# నిజాయితీ - నిష్పాక్షికత వార్తలు దిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : ఈశ్వరగారి రమణ

నిజాయితీ - నిష్పాక్షికత వార్తలు దిన పత్రిక



50 సంవత్సరాల అనుభవం కలిగిన జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించబడుతున్నటువంటి వార్తలు దినపత్రికకు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ లోని జిల్లాల వారీగా మండల వారీగా విలేకరులు కావలెను

040-2001 2222 +91-9000279919





www.vaarthalu.in

మంగళవారం , డిసెంబర్ 16 , 2025 , సంపుటి : 18 సంచిక : 27 - పేజీలు - 10


## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**- ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**



**అమ్మాన్,డిసెంబర్ 15 :** భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి మిగతా2లో...



## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

**పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ మిగతా2లో...

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

**17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**హైదరాబాద్,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష




ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత మిగతా2లో...



## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి**

**అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో మిగతా2లో...

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే



2లో

## గాయకుడు బాలు అందరివాడు

**● మన తెలుగవాడు కావడం గర్వకారణం ● స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం ● బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 :** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు మిగతా2లో...



## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

**- పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం**

**- కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క**

**హైదరాబాద్,డిసెంబర్ 15 :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మిగతా2లో...

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**● హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్ ● నేడు విచారణ జరపనున్న హైకోర్టు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 :** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ మిగతా2లో...



## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

**వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**

**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు మిగతా2లో...

## ఉత్తరాదిలో పెరిగిన చలి

**- ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100కు మిగతా2లో...

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే..

ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు.

## గాయకుడు బాలు అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లా డుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాల సుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఒూఖ అరజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకిం చారు. విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపే ందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరి సర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఉత్తరాదిలో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థిసి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా గ్రామాలకు రావాల్సిన కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీ రాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఐ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ।తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

- ఇండియా కటమికి దానితో సంబంధం లేదు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

**శ్రీనగర్,డిసెంబర్ 15 :** ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహా రంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రం లోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గ ంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

## బిజెపి నుంచి కూతురు సర్పంచ్

### - బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్




**జనగామ,డిసెంబర్ 15 (:** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలక డంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమార్తె గెలుపొందడం విశేషం.

## తెలంగాణ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో సిద్దిపేట శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ



స్థానిక హరిప్రియ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల 9వ తరగతి సి బ్యాచ్ విద్యార్థి అంబటి ధనుష్ గౌడ్ తెలంగాణ స్టేట్ ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 - 26 లో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచాడని పాఠశాలల AGM మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎజాజ్ అలీ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు అకాడమిక్ తో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ సునీల్ కాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ హరిప్రసాద్, జోనల్ పి.ఈ.టి సాగర్, మల్లిక, సతీష్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మొదటిరోజు గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాల దీక్ష అంగరంగ వైభవంగా





**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈరోజు న అంగరంగ వైభవంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము,పెనుగంచిప్రోలు. ఎన్టీఆర్ జిల్లా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నందు ది.15/12/2025 సోమవారం గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మండల దీక్ష మాలాధారణ సందర్భముగా ఆలయ అర్చకులు,ఆలయ పురోహితులు,వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ అమ్మవారి దీక్ష మాలధారణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. మొదటి రోజు సుమారు 800 మంది దీక్ష స్వీకరించారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకాల గ్రామ వాస్తవ్యులు కొత్తకోట వెంకట్రావు దీక్ష స్వాములకు ప్రసాదముల వితరణ చేసినారు. దీక్ష స్వాములకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు,ధర్మకర్తలు కాకాని అలేఖ్య, పాలాది వెంకటరమణ ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు,సూపర్నెంట్ శ్రీ డి.వి.ఎన్ రాజు,లక్ష్మణ్, నాగేశ్వరావు, కార్యాలయ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. బి.మహేశ్వర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి తెలియపరిచారు

## పెనుగంచిప్రోలు ఎంపీడీవో కార్యాలయంలో మహాత్ముడు పొట్టి శ్రీరాములు వర్ధంతి



**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు** పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో మహాత్ముడు పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (డిప్యై. ఎంపీడీవో) కె.వి. సుబ్బారావు , మండల విద్యాధికారి (ఎంఈఓ) డి. రవీందర్ నాయక్ పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మహాత్ముడు పొట్టి శ్రీరాములు సేవలను స్మరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు.

## రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ తండ్రి మార్కపుడి వెంకటేశ్వర్లు 10 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావుబి





**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు** పెనుగంచిప్రోలు మండలం, పోన్నవరం గ్రామంలోని ఈ రోజున రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ తండ్రి మార్కపుడి వెంకటేశ్వర్లు 10 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితో పాటు రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసరి లోకేష్, మండల ఉపాధ్యక్షులు జక్కులూరి దేవదాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నం వెంకటేశ్వరరావు, బలంత రాజా రత్నం, మార్కపుడి కృష్ణా తదితరులు నివాళులు అర్పించారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి సీపీఐ.. దండోరా డిమాండ్





**వార్తలు తాడపత్రి ప్రతినిధి** ఈరోజు 15/12/2025 తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం ఆధ్వర్యంలోలితుఫాన్ వల్ల నష్టపోయిన రైతంగాన్ని ఆదుకోవాలి అని.రాష్ట్ర సిపిఐ కమిటీ ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగినది జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ మాదిగ పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి చింతా పురుషోత్తం వారు మాట్లాడుతూ లిరైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం.ప్రభుత్వాన్ని హెచ్చరించిన టీ ఆదినారాయణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా పురుషోత్తం పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి పెద్ద ఎక్కలూరు విసుబ్బారెడ్డి ఏపీ రైతు సంఘం మండల నాయకుడు..మాట్లాడుతూ రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దపప్పూరు మండలం.లోని తాసిల్దార్.కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం,పెద్దపప్పూరు మండల.తహసీల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ ఆదినారాయణ మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ద ఎక్కలూరు వి సుబ్బారెడ్డి ఏపీ రైతు సంఘం నాయకుడు వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి బోగతి రామేశ్వర్ రెడ్డి మండల సిపిఐ సహాయ కార్యదర్శి తలారిరామకృష్ణ చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కాశిట్ నారాయణస్వామి తలారి నారాయణస్వామి వడ్డీ అంజనప్ప వడ్డే వెంకటరమణ హాజరైనారున.తదితరులు పాల్గొన్నారు

# విజయ్ దివస్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం !

### (16 డిసెంబర్ "విజయ్ దివస్" శుభ సందర్భంగా)

1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో భారత త్రివిధ దళాలు గెలుపొందిన శుభ దినంగా 16 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా "విజయ్ దివస్" వేడుకలను సగర్వంగా, ఘనంగా నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నది. బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి పోరాటంగా 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండియా-పాకిస్థాన్ యుద్ధం13 రోజుల పాటు కొనసాగిన పిదప 16 డిసెంబర్ 1971 రోజున పాకిస్థాన్ ఓటమిని అంగీకరించడంతో బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడం, ఇండియా త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ లొంగిపోవడం,భారత్‌తో పాటు బంగ్లాదేశ్‌లో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. నాటి నుండి ప్రతి ఏట మన త్రివిధ దళాల పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ నాటి యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడా సాంప్రదాయంగా వస్తున్నది.

ఈస్ట్ పాకిస్థాన్, వెస్ట్ పాకిస్థాన్‌లో మధ్య తారస్థాయికి చేరిన విభేదాలు:

1947లో స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన తీవ్ర పరిణామాల్లో దేశం భారత్, పాకిస్థాన్ అనబడే రెండు ముక్కలుగా విభజించబడడం, విభజన తీవ్ర రక్తపు మరకలతో జరగడం చూసాం. విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన పాకిస్థాన్‌లో ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్), వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్) అన రెండు ప్రాంతాలు చేరడం జరిగింది. వెస్ట్ పాకిస్థాన్ అణచివేత చర్యలతో ఈస్ట్ పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నలిగిపోవడం, రెండు ప్రాంతాల ప్రజల మధ్య తీవ్రమైన విభేదాలు పొడచూపడంతో రెండు ప్రాంతాల మధ్య తీవ్ర ఘర్షణలు కొనసాగడం జరిగింది. నాటి పాకిస్థానీ జనరల్ యేహ్యా ఖాన్ దుందుడుకు చర్యలు, బంగ్లాదేశీయులను అణిచివేత, మహిళల మానభంగాలు, అమానవీయ మారణహోమంతో రెండు పాకిస్థానీ ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం పొడచూపడంతో బంగ్లాదేశ్ స్వతంత్రం కోసం యుద్ధం అనివార్యం అయ్యింది. ఈ పోరాటంలో బంగ్లాదేశ్ "ముక్తి బహిణి" దళాల భాగస్వామ్యం కూడా ప్రధానమైనదిగా పేర్కొనబడింది.

"ఆపరేషన్ ట్రిడెంట్" దెబ్బకు తోక ముడిచిన పాకిస్థాన్:

బంగ్లాదేశ్ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వెస్ట్ పాకిస్థాన్ ప్రభుత్వం పని చేయడంతో "బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్"లో తమ స్వతంత్రం కోసం "బంగ్లా విముక్తి" పోరాటాలు ఎగిసిపడడం, దానికి నాటి ఇందిరాగాంధీ నేతృత్వపు భారత ప్రభుత్వం కూడా సహకరించడం గమనించాం. 03 డిసెంబర్ 1971 రోజున భారత్‌పై పాకిస్థానీ ఏయిర్ ఫోర్స్ దాడులు జరపడంతో ఇండియా, పాకిస్థాన్‌లో మధ్య యుద్ధం ప్రారంభం అయ్యింది. దీనికి బదులుగా భారత త్రివిధ దళాలు, ముఖ్యంగా భారత నావికా దళం 04 డిసెంబర్ 1971న నిర్వహించిన "ఆపరేషన్ ట్రిడెంట్" జవాబుతో కరాచీ పోర్ట్ నామరూపాలు లేకుండా పోవడంతో పాకిస్థాన్ బిత్తరపోవడం, భారత్ తన ప్రతాపాన్ని పాక్‌కు రుచి చూపడం గత ఘన చరిత్రగా నిలిచిపోయింది. 14 డిసెంబర్ 1971 రోజున ఈస్ట్ పాకిస్థాన్ గవర్నర్ ఇంటిపై భారత ఏయిర్ ఫోర్స్ దాడులు చేయడంతో ఖంగుతిన్న పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి బంగ్లాదేశ్ ఏర్పడడానికి అంగీకరించడం, 16 డిసెంబర్న పాకిస్థానీ జనరల్ ఏ ఏ కె నాజియా నేతృత్వంలో 93,000 పాకిస్థానీ సైన్యం లొంగిపోవడంతో, పాకిస్థానీ కంబంధహస్తాల నుంచి బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ స్వేచ్ఛను పొందిన ఫలితంగా మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించడం జరిగిపోయింది.

ఇండో-పాక్ యుద్ధంలో ప్రాణ నష్టం:

భారత జనరల్ సామ్ మనేక్‌షా నేతృత్వంలో సాధించిన విజయంలో పాటు 3,000 మంది వరకు భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం, 9,851 మంది వరకు గాయపడడం విచారకరం. పాకిస్థాన్ సైన్యంలో 8,000లకు పైగా మరణాలు, 25,000ల వరకు సైనికులు గాయపడడం జరిగింది. తొమ్మిది నెలలుగా జరిగిన ఈస్ట్, వెస్ట్ పాకిస్థాన్ పోరాటంలో పాకిస్థానీ అనుకూల, వ్యతిరేక దళాల మధ్య జరిగిన పోరులో 3 లక్షల నుంచి 3 మిలియన్ల వరకు సాధారణ ప్రజలు/సైనికులు మరణించడం, అనేక మంది మహిళలు మానభంగం చేయబడడం లాంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోవడం వెస్ట్ పాకిస్థానీ ప్రభుత్వ పెద్దల ఫలితమే అని అర్థం చేసుకోవాలి.భారత త్రివిధ దళాలు అర్జించి పెట్టిన ఈ ఘన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్ రోజున "విజయ్ దివస్" నిర్వహించుకోవడం, ప్రాణత్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు చేయూతను అందించడం జరుగుతున్నది

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ " పొర్లు దండల తో నిరసన...

**మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని**
**ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు..**
**కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది.**
**తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్యను పరిష్కరించాలి...**
**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్...**






**కరీంనగర్** స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని సోమిడి వేణు ప్రసాద్ పోర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడంతో , వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు చాడ ఆనంద్ , కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా ప్రజల గుండెచప్పుడు బుట్టా రేణుక







**ఎమ్మిగనూరు వార్తలు డిసెంబర్ 15:**ఆదోని జిల్లా ఏర్పాటు ఆదోని డివిజన్ లోని కొంతమంది అధికారం అడ్డుపెట్టుకుని జిల్లాను ఏర్పాటు చేయకుండా ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఆదోని జిల్లాను అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు.ఆదోని జిల్లా కోసం ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కూడలి లో విద్యార్థి వామపక్ష ప్రజా సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంఎమ్మిగనూరు,: విద్యార్థి, యువజన, వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు (నాలుగో రోజు) ఆదోని ప్రాంత ప్రజల న్యాయ సాధన లక్ష్యంగా మారాయి. ఈ శాంతియుత పోరాటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంటరీ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్ట శివ నీలకంఠ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కేఆర్ మురహరి రెడ్డి తో పార్టీ శ్రేణులు మద్దతు తెలియజేశారుదీక్షలో కూర్చున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యన్నా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బాల రాజు పట్టణ కార్యదర్శి బాబు రైతు కూలీ సంఘం నాయ కులు ఎల్లప్ప జేఏసీ నాయకులు బతకన్నా సత్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు కృష్ణ రఘునాథ కాజా ఆఫ్రిది గార్లకు నిమ్మరసం అందజేస్తూ, ఈ ఉద్యమాన్ని ప్రజాస్వామ్య ఆకాంక్షల ప్రతీకంగా పేర్కొన్నారు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఆదోని ప్రాంత ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు, యువజనులు, వామపక్ష నాయకులు ముందుండి పోరాట పథంలోకి రావడం గర్వకారణమని బుట్టా రేణుక అన్నారు. "ప్రాంత అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం, యువత భవిష్యత్తు కోసం ఆదోని జిల్లాగా ఏర్పడాలనే డిమాండ్ ప్రజల గుండె చప్పుడుగా మారింది. ఈ ఉద్యమం కేవలం విద్యార్థుల పోరాటం మాత్రమే కాదు, సమస్త ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం" అని ఆమె స్పష్టం చేశారు ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఆదోని జిల్లా ఏర్పాటు ఇష్టపడకపోవడంతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ, ఎమ్మిగనూరు నియోజవర్గం కావాలని, పత్తికొండ నియోజవర్గం కావాలని చెబుతూ జిల్లా ఏర్పాటుకు అడ్డపడుతున్నారని బుట్టా రేణుక ఎత్తిచూపారు.ఇలాంటి ప్రయత్నాలు ప్రజలు తిప్పికొడతారు రిలే నిరాహార దీక్షల్లో ముఖ్యమైన విద్యార్థి, యువజన, ప్రజా, వామపక్ష సంఘాల నేతలు మొహరంగా ఆదోని జిల్లా కావాలని పోరాడుతున్నారు. ఈ ప్రజా అభిప్రాయానికి మేము కట్టుబడి ఉంటామని, వైసిపి ప్రజల వెంట నడుస్తుందని" అని ఆమె మొగ్గు చూపారు.వైసిపి ప్రజా అభిప్రాయాల మేరకు ఆదోని జిల్లా ఏర్పాటు డిమాండ్ చేస్తుందని బుట్టా రేణుక తెలియజేశారు. "ఈ ప్రభుత్వం ఆదోని జిల్లాను ఏర్పాటు చేయకపోతే, రాబోయే రోజుల్లో వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే %ూ% జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో ఆదోని జిల్లాగా ప్రకటించేలా సాధిస్తామని" హామీ ఇచ్చారు. ప్రజల గళాన్ని వినే నాయకత్వం తమతో ఉందన్న నమ్మకాన్ని ఆమె మాటలు బలపరిచాయి. ఆదోని, పత్తికొండ రెవెన్యూ డివిజన్లు అన్ని అభివృద్ధి సూచికాల్లో వెనుకబాటుగా ఉన్నాయి. కోసిగి, పెద్దకడబూరు మండలాల్లో దక్షిణ భారతదేశంలోనే తక్కువ స్త్రీ అక్షరాస్యత, స్త్రీ-పురుష జనాభా నిష్పత్తి ఉంది అన్ని చెప్పారు సిపిఐ(ఎంఎల్), న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యన్న, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బాలరాజు,పట్టణ కార్యదర్శి బాబు, రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లప్ప, జేఏసీ నాయకులు బతకన్న, సత్యనారాయణ రెడ్డి, విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, రగునాథ, కాజా ఆఫ్రిది, గార్ల నిమ్మరాజు మొదలైనవారు రిలే దీక్షలకు సంఘీభావం తెలిపి విరామం ప్రకటించారు.విద్యార్థుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు వృథా కాకుండా, ఆదోని జిల్లా ఏర్పాటు తుదలక్ష్య సాధన వరకు పోరాటం కొనసాగుతుందని ఉద్యమకారులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతియుత పోరాటాలకు సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహ్మద్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి బసిరెడ్డి, చేనేత నియోజవర్గ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి, 15వ వార్డ్ ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి గురువమా భాష, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి, నాయకులు రామకృష్ణ, ఉరుకుంద గౌడ్, వీరాంజనేయులు, ఇబ్రహీం, ఎమ్మిగనూరు మండల గోనెగండ్ల మండల, నందవరం మండల మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాయర్ లోకనంద సేవలు మరువలేనివి

**ఆ కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందన్న ఎమ్మెల్యే కాలవ.**



**రాయదుర్గం, వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి లోకనంద న్యాయసేవలు మరవలేనివని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. ఆయన మృతి తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. రాయదుర్గం పట్టణంలో లోకనంద భౌతికకాయానికి సోమవారం ఆయన పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకనందతో తన వ్యక్తిగత సంబంధాలను ఎమ్మెల్యే వివరించారు. ఆఖరి వరకు సామాజిక సేవా దృక్పథంతోనే న్యాయ వృత్తిలో కొనసాగారన్నారు. భూమి లేదా క్రిమినల్ తగాదాలు ఉన్నాయని ఆయన్ను ఎవరు కలిసినా... ఎప్పుడు తనకు ఇంత డబ్బు ఇస్తేనే కేసు వాదిస్తానని డిమాండ్ చేయలేదన్నారు. డబ్బు కోసం ఏనాడు తాపత్రయపడే వ్యక్తి కాదన్నారు. క్లైంట్ ఆర్థిక పరిస్థితి, వాతావరణం ఇవన్నీ తెలుసుకొని వాళ్లకు న్యాయ సాయం చేసే వారన్నారు. ముఖ్యంగా 2019 బి24 మధ్యన జగన్మోహన్ రెడ్డి అరాచకమైన పరిపాలనలో ఎంతో మంది తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన, స్వయంగా తనపైన అనేక అక్రమ కేసులు బనాయించారన్నారు. ఐతే ఏ రోజు తనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులతో కాని, కార్యకర్తలతో కాని నయాపైసా కూడా తీసుకోకుండానే వాదించారన్నారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు, పార్టీ పరంగా తెలుగుదేశం పార్టీకి, ఒక మంచి వ్యక్తి పరంగా రాయదుర్గం పట్టణానికి, ఈ నియోజకవర్గానికి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ పరంగానూ, వ్యక్తిగతంగాను ఎప్పుడూ తోడుగా నిలుస్తామన్నారు. ఆయనలేని లోటు తీర్చలేనిదని, ఆబాధ నుంచి త్వరగా ఆ కుటుంబం కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

# ఏలూరు తూర్పువీధి శ్రీ గంగానమ్మను దర్శించుకున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత

**ఏలూరు, డిసెంబర్ 15(వార్తలు ప్రతినిధి)-** శతాబ్దకాలంపైగా ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవారీ జాతర 2025 - 26 లో భాగంగా అమ్మవార్లను తమ కుమార్తెతో కలిసి సోమవారం తెల్లవారుజామున దర్శించుకున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత. హోం మంత్రి అనితకు మంగళ వాయిద్యాలతో, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన జాతర కమిటీ నిర్వాహకులు వంకినేనీ భాను ప్రకాష్ మరియు జాతర కమిటీ నిర్వాహకులు.జాతర సందర్భంగా మేడలలో కొలువుదీరిన శ్రీ కొర్లపాటి అంకమ్మ, శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను దర్శించుకునీ అమ్మవార్లకు సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత. పూజల అనంతరం హోం మంత్రి అనితకు అమ్మవారి చీరను కానుకగా సమర్పించి తీర్థప్రసాదాలు అందజేసిన ఏలూరు





తూర్పు వీధి గంగానమ్మ జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్ మరియు జాతర కమిటీ నిర్వాహకులు..కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ,ఏలూరు నగర మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిల్లపల్లి సారథి సహా పలువురు ప్రజా ప్రతినిధులు. హోమ్ మంత్రి పర్యటన సందర్భంగా ఆలయం వద్ద జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు - బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్, వన్ టౌన్ సిఐ సత్యనారాయణ.

# జగ్గయ్యపేట మార్కెట్ యార్డులో ధాన్యం సేకరణ ప్రక్రియ పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** జగ్గయ్యపేట పట్టణ మార్కెట్ యార్డులో రైతుల నుంచి జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ , వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ , రైతు నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్‌లోని ఏర్పాట్లను సమీక్షించారు.ఇటీవల జగ్గయ్యపేట పట్టణ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మల్లెల సీతమ్మ . వైస్ చైర్మన్‌గా అడుసుమల్లి ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైతులు తీసుకువచ్చిన ధాన్యం తూకం, తేమ శాతం పరిశీలన, కొనుగోలు విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది. రైతులు పండించిన ప్రతి గింజను న్యాయమైన మద్దతు ధరతో కొనుగోలు చేయడమే కూటమి



ప్రభుత్వ లక్ష్యం. మార్కెట్ యార్డుల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా, వేగవంతంగా ధాన్యం సేకరణ జరగాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. తేమ శాతం, తూకం, చెల్లింపుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించాం. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి భవాని , గౌరవరం పీఏసీఎస్ చైర్మన్ కట్టా వెంకట



నరసింహారావు, గోపాలకృష్ణ రైతు సేవా సహకార సమితి చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కృష్ణ ఫార్మర్స్ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావతు శ్రీను నాయక్, కౌన్సిలర్ తుమ్మల ప్రభాకర్,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, మార్కపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం సమగ్రాభివృద్ధికి కృషి ప్రజలను నొప్పించేలా ఏపని చేయం పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా

**రాయదుర్గం, వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**అభివృద్ధి చెందిన ఇతర మున్సిపాలిటీలతో సమానంగా రాయదుర్గాన్ని అన్ని విధాల ముందుకు నడిపిస్తామని పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ ఉన్నతీకరణతో ప్రజలపై ఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టం చేశారు. ప్రజలను నొప్పించే ఏ పని తాను చేయనని హామీ ఇచ్చారు. రాయదుర్గం మున్సిపాలిటీలో చెత్త తొలగింపునకు కొత్తగా మంజూరైన రెండు ట్రాక్టర్లను సోమవారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయల కల్పన కోసం ఉపయోగిస్తానన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీ ఆదాయం తక్కువగా ఉన్నందున ఆశించిన స్థాయిలో అభివృద్ధి వీలుకావటం లేదన్నారు. దాంతో అదనపు నిధులను తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి వివిధ పద్దుల ద్వారా అందుతున్న అభివృద్ధి నిధుల్లో కొంతైనా రాయదుర్గానికి తీసుకురావాలన్న గట్టి పట్టుదలతో పని చేస్తున్నానన్నారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల్లో రూ.50 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇదివరకే విన్నవించడం, ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి రాయదుర్గం అభివృద్ధికి సంబంధించిన అంశంపై చర్చించానన్నారు. కొత్తగా మురికి కాలువల ఏర్పాటు కు రూ.23 కోట్ల మంజూరుకు ఆయన హామీ ఇచ్చారన్నారు. అమృత్ పథకం ద్వారా తాగునీటి సౌకర్యాలు విస్తృత పరచడానికి రూ.78 కోట్లతో త్వరలో టెండర్లు కూడా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆరు తాగునీటి ట్యాంకుల నిర్మాణంతో





పాటు రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లో ఆరువేల కొత్త కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి మార్గం సుగుమవుతుందన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన నిధుల నుండి మూడు దశల్లో నిధులు సమకూర్చుకోవడానికి వీలుగా సమగ్ర ప్రతిపాదనలు సమర్పించామన్నారు. రాబోయే మూడున్నర ఏళ్లలో కనీసం రూ.100 కోట్లు మున్సిపాలిటీలో ఖర్చుపెట్టి రాయదుర్గాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ ఏడాది రూ.2.30కోట్లతో పట్టణంలో వివిధ రకాల పనులు ప్రారంభించామన్నారు. అందులో దాదాపు 50% ఇప్పటికే పూర్తి చేసుకోగలిగామని పేర్కొన్నారు. ఏ ఒక్క అవకాశన్నీ వదలకుండా ఎక్కడ వీలైతే అక్కడ నుండి నిధులు సమీకరించి రాయదుర్గం పట్టణాన్ని అన్ని మున్సిపాలిటీలతో సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. పట్టణ ప్రజలు తమ పిల్లాపాపాలతో ఆనందంగా ఉండాలన్నదే తన ఆశ, ఆకాంక్షని కాలవ స్పష్టం చేశారు.అసత్యాలను నమ్మకండి... ప్రజలకు నొప్పించే ఏ పని చేయను.రాయదుర్గం మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ వన్ కు ఇటీవల ఉన్నతీకరణ చేయడం జరిగిందన్నారు.దానివల్ల పట్టణ అభివృద్ధితోపాటు మౌలిక వసతు లు కల్పనకు అదనపు నిధులు పొందటానికి వీలవుతుందన్నారు. అయితే ప్రజలపై ఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టం చేశారు. కొంతమంది ఉన్నతీకరణ వల్ల పన్నులు పెరుగుతాయని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు నొప్పి చేకూర్చే ఏలాంటి పనులు తాము చేయమని హామీ ఇచ్చారు. పన్నుల పెంపు అన్నది భూముల, స్థలాల విలువ పెరగడం వల్ల జరుగు తుంది మినహా మున్సిపాలిటీ ఉన్నతికరణ వల్ల కాదని వివరిం చారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇచ్చే మార్కెట్ విలువ ఆధారంగా పన్నుల హెచ్చుతగ్గులు ఆధారపడి ఉంటుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, టకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు, ప్రశాంతి, బండి భారతి, తిప్పయ్య, కడ్డిపూడి మహబూబ్ బాషా, అగ్రహారం కిరణ్, ఇనాయత్, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చే కేంద్ర ప్రభుత్వ కుట్రల్ని ప్రతిఘటించండి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున పిలుపు

**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని గ్యారెంటీ చేయడానికి 2005లో వామపక్షాల ఉద్యమంతో తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని ఒక సాధారణ సంక్షేమ పథకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గ్రామీణ ప్రాంత ప్రజలందరూ ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున పిలుపునిచ్చారు.నేటి వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పని దినాలు కల్పించి రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సవరణ బిల్లు,పేరు మార్చడానికి మాత్రమే ఉద్దేశించింది కాదని, పూజ్యబాపు గ్రామీణ రోజ్‌ఘర్ యోజన పేరుతో చేసిన ఈ సవరణ చాలా ప్రమాదకరమైనదని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మహాత్మాగాంధీ పేరు తొలగించడమే కాకుండా దీని చట్టం కాస్త పథకంగా మార్చడానికి ప్రయత్నం చేస్తోందని, పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు



.ఇప్పటి వరకు గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధిహామీ చట్టం కల్పించిన హక్కు రద్దవుతుందని. 100 రోజుల పనిదినాన్ని 125 రోజుల పనిదినాలుగా పెంచుతూ చేసిన నిర్ణయం హర్షనీయమేనని అయినప్పటికీ నిజానికి పథకం ఎత్తివేయడానికి ఇది ఒక తురుపు ముక్క మాత్రమేనని తెలిపారు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో కుటుంబానికి 100 రోజులు పనిదినాలు గ్యారెంటీగా కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని. చట్ట ప్రకారం పనికల్పించని రోజులకు నిరుద్యోగ భృతి ఇవ్వాల్సివుందని అయితే మోడీ ప్రభుత్వం దీనిని ఎక్కడా అమలు జరిపిన దాఖలాలు లేవని అన్నారు. భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్ళకు లొంగి క్రమంగా ఈ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పథకంగా మారు స్తున్నదని,ఇప్పటి వరకు హక్కుగా ఉన్న ఈ చట్టంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడమేగాకుండా వ్యవసాయ వేతనాల స్థిరీకరణకు కూడా కొంత వరకు తోడ్ప డిందనివలసలను సైతం కొంత వరకు అరికట్టబడ్డాయని అన్నారు.అంతేకాకుండా పట్టణాలకు కూడా ఈ పథకాన్ని విస్తరిం చాలని వామపక్షాలు డిమాండ్ చేస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఉన్న పథకాన్ని నీరుగారిచేందుకు ప్రయత్నాలు చేయడం సరైనది కాదని మండిపడ్డారు.కావున వ్యవసాయ కూలీలు, పేద, మధ్యతరగతి రైతులు, పట్టణ శ్రామికులు ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుయత్నాలను ప్రతిఘటించి ఈ చట్టాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు పట్టణ కమిటీ సభ్యులు శంకర్ మధు రమేష్ తదితరులు.
నమస్కారములతో బిమల్లికార్జున సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.

## నూతన కారును ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు విమల భాను ప్రారంభించారు





**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు కోమటి వెంకటేశ్వరరావు నూతనంగా కొనుగోలు చేసిన కారును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు సతీమణి సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్బిమరియు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## త్యాగమూర్తికి ఘన నివాళి



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడిలో 15-12-2025 న తెలుగు మరియు చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర సాధన కోసంప్రాణాలనుఅర్పించినఅమరవీరుడు, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములుఅని కొనియాడారు.కళాశాలవైస్ప్రిన్సిపాల్ ఎన్.జె.కే. నరేంద్రకుమార్గారుమాట్లాడుతూ, త్యాగం, సంకల్పం, సేవాభావం కలిగిన వ్యక్తిగా పొట్టి శ్రీరాములు గారుప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయులుఅనివిద్యార్థులకుహితబోధ చేశారు.చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఏ. సంతోష్ రావు పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను, ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావంలో ఆయన పాత్రను విశదంగా వివరించారు.తెలుగు శాఖాధిపతి డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఒక వ్యక్తియొక్కదృఢ సంకల్పమే లక్షలాది ప్రజల భవిష్యత్తుకు పునాది అవుతుందనే విషయాన్ని పొట్టి శ్రీరాములు జీవితం నిరూపిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి. సరస్వతి గారు వందన సమర్పణ చేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## లింగపాలెం లో ఔషధ ఫార్మసీ జనరిక్ మందుల షాపు ప్రారంభోత్సవం

**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15** :ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెంలో ఆంజనేయస్వామివారి గుడి పక్కన నూతనంగా ప్రజా ఔషది ఫార్మసి జనరిక్ మందుల షాపును ప్రారంభించారు. ఈ fc కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా, వై.సి.పి యువ నాయకులు, పర్రెడ్డి శశిధర్ రెడ్డి (వాసు బాబు), చిలుకూరు రఘునాధరెడ్డి, వై.సి.పి సీనియర్ నాయకులు, ఎంపిటిసి భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి మందుల షాపును ప్రారంభోత్సవం చేసారు. జనరిక్ మందుల షాపు ప్రొప్రయిటర్ పామర్తి నాగబాబు మాట్లాడుతూ లింగపాలెం మండల ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన మా జనరిక్ మందుల షాపును ఉపయోగించుకుని అతి తక్కువ ధరకే అన్నిరకాల మందులను పొందవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## లింగపాలెం బస్టాండ్ ఆవరణలో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం, లింగపాలెంలో ఈ రోజు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా, లింగపాలెం గ్రామ ఆర్య వైశ్య సంఘం తరుపున లింగపాలెం ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషంట్లకు పళ్ళు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాకి రాము,చిట్లూరి నాగేశ్వరరావు, మడుపల్లి తరుణ్ కుమార్, గోళ్ళ కృష్ణారావు,గోళ్ళ శ్రీనివాసరావు, చిట్లూరి సత్యనారాయణ, చిట్లూరి కాశీ, చిట్లూరి శ్రీనివాసరావు, మాడా రమేష్, చిట్లూరి చినబాబు,మడుపల్లి శ్రీనివాసరావు, గ్రంధాలయ అధికారి సయ్యద్ లతీఫ్, తదితర ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఆదినారాయణరెడ్డి

**రైల్వే కోడూరు, వార్తలు 15:**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు డిసెంబర్ 15 కడపలో జరిగిన ఎస్.టి.యు రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జి ఆదినారాయణ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 28 సంవత్సరాలుగా ఓబులవారిపల్లె మండలంలో ఉపాధ్యాయుడిగా విద్యార్థుల కు సంబంధిత శాఖ అధికారులతో అంకితభావంతో సేవలందిస్తున్నారు.కేవలం బోధనలోనే కాకుండా, ఉపాధ్యాయ సంఘ కార్యక్రమాల్లోనూ ఆదినారాయణ రెడ్డి చురుగ్గా పాల్గొనేవాడు గతంలో ఎస్.టి.యు మండల జిల్లా శాఖలలో వివిధ కీలక పదవులను చేపట్టి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముఖ్య పాత్ర పోషించారనె చెప్పాలి .ఆయనకున్న ఈ అపార అనుభవం సేవా గుణం వల్లే నేడు రాష్ట్ర స్థాయి నాయకత్వ పదవి వరించిందని తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగంపేట పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఏలూరులో తూర్పు వీధి గంగానమ్మ జాతర కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న హెూం మంత్రి అనిత.




**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**ఏలూరు, డిసెంబర్ 15:- ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న తూర్పు వీధి గంగానమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. జాతరలో భాగంగా మేడలపై కొలువుదీరిన శ్రీ కొర్లపాటి అంకమ్మ, శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను దర్శించుకొని సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్‌లతో కలిసి అమ్మవారికి చీరను కానుకగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో జిల్లా కేంద్రం కోసం నిరసన సెగలు




**రైల్వే కోడూరు, వార్తలు 15** అన్నమయ్య జిల్లా.రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలంటూ భారీ నిరసన సెగలు చెలరేగాయి ఎన్నికల ప్రచార సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరిచారని రాయచోటి జిల్లా కేంద్రానికి సరైన వసతులు లేవని రాజంపేటకు 70 కిలో మీటర్ల దూరంలో రేణిగుంట ఎయిర్పోర్ట్ రైల్వే స్టేషన్ బ్రిటిష్ హయామ్ నుంచి ఉన్న ఆఫీసు లు చెయ్యరు నుంచి త్రాగునీరు మరిన్ని ఆఫీసులకు కావలసిన స్థలము సమృద్ధిగా ఉన్నాయని ముఖ్యమంత్రి గారు ఇవన్నీ ఆలోచించి రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నిన్నటి నుంచి మొదలైన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూ ఈరోజు జేఏసీ ఆధ్వర్యంలో 5 వేల మంది విద్యార్థి విద్యార్థులతో భారీ ర్యాలీ దేవత రూపంలో విద్యార్థి నిలు నిరసన మానవహారం ధర్నా నిర్వహించారు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ మోకాళ్లపై మోకరిల్లి రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ డిమాండ్ చేశారు

## ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి




**ఏలూరు, డిసెంబర్ 15 (వార్తలు ప్రతినిధి)**ఆయన ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ పునరంకితు లు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఏలూరు వసంత మహల్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య ప్రము ఖులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తెలుగువారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి జీవపోసిందని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూనే, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళ పల్లి పార్థసారథి, మాజీ కార్పొరేటర్ గూడవల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య, మద్దుల పవన్ కుమార్, తవ్వా అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## లింగపాలెం జూబ్లీ నగర్ సీఎం చర్చి వద్ద ఏలూరు పీఠం జూబ్లీ ముగింపు వేడుకలు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**లింగపాలెం మండలం జూబ్లీనగర్ ఆర్ సి ఎం చర్చి వద్ద ఏలూరు పీఠం జూబ్లీ ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏలూరు బిషప్ పొలిమేర జయరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మంచి ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో దేవుని దీవెనలతో ఎల్లప్పుడూ ఆశీర్వదింపబడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. క్రైస్తవ ప్రజలకు క్రిస్మస్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు మరియు హైందవ సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చింతలపూడి వికారియేట్ ఫాదర్ బొడ్డు.జ్ఞాన ప్రకాశం, ఫాదర్ కామ.మాథ్యూ, ఫాదర్ కుమార్, కన్య స్త్రీలు, క్రైస్తవ సహెూదరులు పాల్గొన్నారు.

## చింతలపూడి పట్టణంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో పొట్టి శ్రీరాములు 74వ వర్ధంతి కార్యక్రమంలో చింతలపూడి మానవతా సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.

# సమాజ సేవే జీవితం సమాజ సేవే సందేశం:-జి.గంగారామ్

### జి. గంగారామ్ సేవలు స్ఫూర్తిదాయకం భావన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్య సంస్థ ఘన గౌరవ సత్కారం



**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15.**రాయదుర్గం పట్టణంలో సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ జి. గంగారామ్ గారు చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం గా నిలుస్తున్నాయి. మాటలకే పరిమితం కాకుండా, చేతలతో సేవను ఆచరిస్తూ ముందుకు సాగుతున్న ఆయన సేవాభావాన్ని గుర్తించిన రాయదుర్గం పట్టణంలోనే అహర్నిశలు కష్టపడుతూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న భావన ఇంగ్లీష్ మీడియాం హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయనను గౌరవంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సేవా భావం, మానవతా విలువలు, సమాజ పట్ల బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు రాజుకోపాలు సార్ గారు,ఇందిరా మేడం గారు మాట్లాడుతూ %-% "సేవా భారత్ ట్రస్ట్ ద్వారా జి. గంగారామ్ గారు చేస్తున్న సేవలు కేవలం సహాయమే కాదు, సమాజాన్ని మార్చే శక్తి" అని పేర్కొన్నారు. పేదలు, అనాథలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మారిన జి. గంగారామ్ గారి జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల సేవలను విద్యార్థుల ముందుకు తీసుకురావడం ద్వారా రేపటి తరం బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలదని అభిప్రాయపడ్డారు. సత్కారానికి స్పందించిన జి. గంగారామ్ గారు మాట్లాడుతూ – "సేవ చేయడం నా లక్ష్యం కాదు, నా బాధ్యత. సమాజం ఇచ్చినదాన్ని తిరిగి సమాజానికే అందించడమే నా జీవన తత్వం" అని పేర్కొన్నారు. తన సేవా ప్రయాణంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భావన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపకులు స్కూల్ రాజుకోపాలు సార్ గారు,ఇందిరా మేడం గారు,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సేవ అనే పదానికి అర్థం చెప్పేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జి. గంగారామ్ గారి సేవా ప్రయాణం రాయదుర్గం పట్టణానికే కాదు, సమాజానికే మార్గదర్శకంగా నిలుస్తోంది.

# కళాకారులను విస్మరిస్తే పుట్టగతులు ఉండవు చెక్కభజన కళ ను వృత్తి కళ గా గుర్తించాలి అమ్మలదిన్నె కుల్లాయప్ప డిమాండ్




**అనంతపురం వార్తలు ప్రతినిధి 15:**కళాకారులను విస్మరిస్తే ఏ ప్రభుత్వమైనా కుప్ప కూలి పోవక తప్పదని హెచ్చరించారు అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో సీనియర్ రంగస్థల కళాకారులు మధ్యాహ్నంరాము అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అమ్మలదిన్నె కుల్లాయప్ప మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కళాకారులు పట్టించుకోకుండా విస్మరించి వారికి ఏ విధమైనటువంటి ఆసరా కల్పించకపోవడంతో ప్రభుత్వం నిట్టు నిలువన కూలిపోయిందని ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు కళాకారులను విస్మరిస్తే అధికారం కోల్పోక తప్పదని కూటమి ప్రభుత్వం నాయకులకు హెచ్చరించారు జానపద కళలలో ముఖ్యమైన కళ ప్రాచీనమైన చెక్కభజన ఒక కళ అని అలాంటి కళ కనుమరుగవుతుందని ఆ కలను నమ్ముకున్న చెక్కభజన కళాకారులు వీదిన పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆసరా కల్పించక. ఆరోగ్యం సహకరించక ఎక్కడ అప్పులు పుట్టక చాలామంది ఇబ్బందులు పడి చనిపోతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన చెందారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెక్కభజన కలను వృత్తి కళ గా గుర్తించి చెక్కభజన కళాకారులను ఆదుకోవాలని వారికి ఆసరా కల్పించి గుర్తింపు కార్డులు పెన్షన్లు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా కూటమీ ప్రభుత్వాన్ని కోరారు డప్పు కళాకారులకు నాయి బ్రాహ్మణులకు రజకులకు ఆటో వాళ్లకు దేవాలయాల అర్చకులకు ఆసర కల్పిస్తున్న కూటమి చెక్కభజన కళాకారులను గుర్తించలే దని 2019వ సంవత్సరంలో అనేకమైనటువంటి సంక్షేమ పథకాలలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పాట రూపంలో అవగాహన కల్పించారని అలాంటి చెక్కభజన కళాకారులు ఈరోజు ఏ దిక్కు లేక ఆసరా లేక పెన్షన్ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఆవేదనసరి చెందారు ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ స్పందించి చెక్కభజన కళాకారులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుల్లాయప్ప కార్యదర్శి మల్లికార్జున సినియర్ రంగస్థల కళాకారులు మధ్యాహ్నం రాము చిన్నకోట్ల శ్రీరాములు చెన్నంపల్లి నారాయణస్వామి నార్పల రాజు తదితర రంగస్థల చెక్కభజన కళాకారులు పాల్గొన్నారు

# ప్రజా దర్బారును సద్వినియోగపర్చుకోండి

### ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నపం....



**రాయదుర్గం, వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం రూపొందించిన ప్రజా దర్బారును సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాయదుర్గం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజక వర్గానికి విజన్ 2047 కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అందులో ఐదుగురు సిబ్బందిని నియమించారన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలను ఈ ఐదుగురి సభ్యుల బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయ పరుచుకుంటూ వేటిని పరిష్కరించారు..? వేటిని పరిష్కరించలేదు. ? అందుకు కారణా లను అన్వేషిస్తుందన్నారు. ఆన్లైన్లో ఎమ్మెల్యే కూడా పరిశీలించ వచ్చన్నారు. తద్వారా యంత్రాంగం మరింత బాధ్యతగా, చురుగ్గా పనిచేస్తుందన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి వీలవుతోందని వివరించారు. రాయదుర్గం నియోజకవర్గం లో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బార్ లో 332 అర్జీలను తాను స్వీకరించినట్లు వెల్లడించారు. అందులో 141 ఫిర్యాదులను పరిష్కరించారని, మరో 189 వివిధ స్థాయిల్లో పరిశీలించడం జరుగుతుందన్నారు. వీటిలో 194 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ఎక్కువగా కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి భాగ పరిష్కారాలు, కొత్త పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు, సాగు హక్కు పట్టా, సర్వే హద్దులు గుర్తించడం తదితర అంశాలకు సంబంధించినవి వచ్చాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వీటి పరిష్కారానికి అగ్ర తాంబూలం ఇస్తోందన్నారు. క్రమ పద్ధతిలో సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ సిస్టం పని చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో





**డిసెంబర్ 15వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** విజయవాడ డివిజన్ పరిధిలోని ఈరోజు న "ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నుంచి సేకరించిన సంతకాలను వైసిపి కేంద్ర కార్యాలయానికి పంపిన ఎన్టీఆర్ జిల్లా నాయకులు""చుట్టుగుంట సెంటర్ నుంచి శిఖమణి సెంటర్ వరకు 5,000 మందితో ర్యాలీగా వెళ్లిన వైసీపీ శ్రేణులు" "సంతకాలు సేకరించిన పత్రాల వాహనాన్నీ జెండా ఊపి కేంద్ర వైస్సార్సీపీ కార్యలయంకు పంపిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ,వెస్ట్ ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్ ,సెంట్రల్ ఇంచార్జ్ మల్లాది విష్ణు ,నందిగామ ఇంచార్జ్ మొండితోక జగన్మోహన్ రావు ,జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ,తిరువూరు ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ,ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ,యువ నాయకుడు జోగి రాజీవ్ ,మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,రాష్ట్ర సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు " 'జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కామెంట్స్" జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 4,21,217 మంది ప్రజల సంతకాలు సేకరించాం కార్యక్రమం విజయవంతం అవటానికి కృషిచేసిన నియోజకవర్గ ఇన్చార్జులు,పార్టీ శ్రేణులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా ..కూటమి ప్రభుత్వం ఎప్పటికైనా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెనక్కి తగ్గాలి కోటి మందికి పైగా ఇప్పటికే సంతకాలు తెలియజేసి తమ నిరసన వ్యక్తం చేశారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెనక్కి తగ్గాలి లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురవుతారు ఈ సంతకాల మొత్తాన్ని గవర్నర్ కు వైసిపి అధినేత జగన్ ఈనెల 18వ తేదీన అందచేస్తారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,డివిజన్,మండల,గ్రామ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు,డివిజన్ కార్పొరేటర్లు,ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న - చింతలపూడి ఎస్సై కె.సతీష్ కుమార్








**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో నగర పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం ఆధ్వర్యంలో, బోడ రాణి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ బోడ అనీష్ కుమార్ 150 మంది వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారుఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై కె.సతీష్ కుమార్ మాట్లాడుతూలి తమకు ఉన్నదాని లో నుండి నిరు పేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించాలని,ప్రతి ఒక్కరు తమకు అవకాశం ఉన్నంతమేరకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు, చింతల పూడి టౌన్ టిడిపి అధ్యక్షులు తాటి అప్పారావు మాట్లాడుతూ చలి విపరీతంగా పెరగడం తో వృద్ధులు చలికి తట్టుకోలేక అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందిని గమనించి,బోడ రాణి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా దుప్పట్లను పంపిణీ చేయడం హర్షిం చదగిన విషయ మని నిర్వాహకులను అభినందించారు ట్రస్ట్ వ్యవస్థాపకులు,చైర్మన్ బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదో ఒక రూపంలో సమాజసేవ చేస్తూనే ఉన్నామని,తన కన్నతల్లి బోడ రాణి గారి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అనీష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో లిపాస్టర్ యేసు రాజు,చింతలపూడి పిఎసిఎస్ కార్యదర్శి మాచినేని బాలకృష్ణ,అధ్యక్షులు తిరుమిల్లి రామారావు,ఏలూరు జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు, నియోజకవర్గ నాయకులు మారుమూడి థామస్,నాయకులు నల్లమాటి రామకృష్ణ,గన్నమనేని వాసు,కర్లపూడి రాజారత్నం, మద్రిపూడి నాగేశ్వరమ్మ,కంభం రమేష్,కంచర్ల అబ్రహం,సుభాని, పూడి సుబ్బారావు, కొలికిపాము రాంబాబు, మద్ద ఆనంద్,టోకురి ఏబు,దొడ్డిగర్ల ప్రభాకర్,బోడ సాగర్,పీక నాగేంద్ర,గుమ్మళ్ళ జగదీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చదివి, అంతర్జాతీయ కొలువులు: చిట్వేలి సోదరీమణుల సంచలనం

**-రైతు కుటుంబంలో పుట్టి, ఇంగ్లీషులో దారాళంగా మాట్లాడుతున్న సరస్వతీ పుత్రికలు**
**-కష్టేఫలి నిరూపణ: సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్ ప్రశంస**



**చిట్వేలి, డిసెంబర్ 15 వార్తలు ప్రతినిధి** ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే అంతర్జాతీయ అవకాశాలు దక్కవనే అపోహలను పటాపంచలు చేస్తూ, చిట్వేలికి చెందిన ఇద్దరు యువతులు తమ ప్రతిభతో ఏకంగా అమెరికన్ కంపెనీలో ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచారు. ఈ అమ్మాయిలు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడుతుంటే, వారు ఏదో ఖరీదైన ప్రైవేట్ లేదా కార్పొరేట్ సంస్థల్లో చదివి ఉంటారని అనుకుంటే, అది పొరపాటే. వీరు చదివింది చిట్వేలిజెడ్.పి.హెచ్.ఎస్.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాత్రమే.

-సామాన్య కుటుంబం... అసామాన్య లక్ష్యం:

చిట్వేలి బ్రాహ్మణ వీధికి చెందిన చెంజి మనోహర (తండ్రి), విజయ (తల్లి) దంపతులకు ముగ్గురు సంతానం: నవీన, భార్గవి, బాలాజీ . రైతు కుటుంబంలో పుట్టిన ఈ ముగ్గురు పిల్లల ఉన్నత విద్యకు పునాది వేసింది ప్రభుత్వ పాఠశాలే. నవీన చిన్నప్పటినుండి చదువులలో దిట్టగా ఉండి, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటింది. ఆమె తన సోదరి భార్గవికి, తమ్ముడు బాలాజీకి చదువు పట్ల నిరంతరం ప్రోత్సాహం అందించేది. నవీన విద్యార్థి దశలో కరోనా విపత్తు కారణంగా రెండు సంవత్సరాల పాటు విద్యకు అంతరాయం కలిగింది. ఆ సమయంలో ఆమె కొన్నాళ్ళు వాలంటీర్ ఉద్యోగం చేస్తూనే, కరస్పాండెంట్స్ ద్వారా విద్యను కొనసాగించి ఇంటర్ పూర్తి చేసింది. ఆ తర్వాత అక్కాచెల్లెళ్లు ఇద్దరూ కలిసి తిరుపతిలోని ఒకే కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం నవీన, భార్గవి ఇద్దరూ అమెరికన్ కంపెనీలో సైబర్ విభాగంలో ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగం చేస్తూనే, ప్రైవేటుగా ఎంబీఏ కోర్సును అభ్యసిస్తున్నారు. వారి తమ్ముడు బాలాజీ మధురైలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

-తండ్రి పట్టుదలే ప్రధానం:

పిల్లల విజయం వెనుక తండ్రి చెంజి మనోహర కృషి ఎంతో ఉంది. చిన్ననాటి నుండి పిల్లలకు చదువుపై ఉన్న మక్కువను చూసి,ఎంత కష్టమైనా సరే ఉన్నత విద్యలు చదివించాలని ఆయన పట్టుబట్టారు. ఎప్పటికప్పుడు మిత్రులతో చర్చించి, సలహాలు, సూచనలు తీసుకొని వాటిని కచ్చితంగా పాటించడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని స్థానికులు చెబుతున్నారు.

-ప్రశంసల వెల్లువ:

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, "కష్టేఫలి. కష్టాన్ని ఇష్టంగా చేస్తే జీవితంలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని ఈ చిన్నారులు నిరూపించారు. నేటి సమాజంలో ఈ సరస్వతీ పుత్రికలు ఆదర్శంగా నిలిచారు" అని ప్రశంసించారు. వీరి భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ, ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా పిల్లల భవిష్యత్తు కొరకు అహర్నిశలు కష్టపడిన తల్లిదండ్రులకు చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ సేవా సంస్థ తరఫున మరియు చెంజి మనోహర మిత్రబృందం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నుంచి సేకరించిన సంతకాలను వైసిపి కేంద్ర కార్యాలయానికి పంపిన ఎన్టీఆర్ జిల్లా నాయకులు

**చుట్టుగుంట సెంటర్ నుంచి శిఖమణి సెంటర్ వరకు 5,000 మందితో ర్యాలీగా వెళ్లిన వైసీపీ శ్రేణులు**







**డిసెంబర్ 16 వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** విజయవాడ డివిజన్ పరిధిలోని సంతకాలు సేకరించిన పత్రాల వాహనాన్నీ జెండా ఊపి కేంద్ర వైస్సార్సీపీ కార్యాలయం కు పంపిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, వెస్ట్ ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ ఇంచార్జ్ మల్లాది విష్ణు, నందిగామ ఇంచార్జ్ మొండితోక జగన్మోహన్ రావు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, తిరువురు ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు..కేంద్ర కార్యాలయం వద్ద కోటి సంతకాల వాహనాన్ని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీ.జీ సుధాకర్ బాబు కి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 4,21,217 మంది ప్రజల సంతకాలు సేకరించాం. కార్యక్రమం విజయవంతం అవటానికి కృషిచేసిన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు, పార్టీ శ్రేణులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఎప్పటికైనా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెనక్కి తగ్గాలికోటి మందికి పైగా ఇప్పటికే సంతకాలు తెలియజేసి తమ నిరసన వ్యక్తం చేశారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెనక్కి తగ్గాలి లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురవుతారు ఈ సంతకాల మొత్తాన్ని గవర్నర్ కు వైసిపి అధినేత జగన్ ఈనెల 18వ తేదీన అందచేస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, డివిజన్ కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం

**"అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి"**



**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు తెలుగు శాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, కళాశాలలో ప్రముఖ వ్యక్తుల జయంతి మరియు వర్ధంతి జరుపుకుంటామని సమాజాన్ని ప్రభావితులు చేసిన మహనీయులకు సంబంధించి ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ముఖ్యంగా ఈరోజు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆత్మబలిదానం చేసి భారతదేశ పటంలో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడడానికి కారకులైన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామనీ అన్నారు. 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష తో ఎంత దారుణ మరణ వేదన అనుభవించి తెలుగువారి కోసం ఆయన అసువులు బాసారో చెప్పడానికి మాటలు లేవు అన్నారు. కనుక విద్యార్థిని విద్యార్థులు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు శ్రీ పొట్టి శ్రీరాములు గారి మహోన్నత కృషి ఆంధ్ర రాష్ట్ర ఆర్భవించిన క్రమం గురించి తెలుసుకోవాలన్నారు. తెలుగు అధ్యాపకులు డి నారాయణ ప్రసంగిస్తూ, తన కోసమో తన ఇంటి కోసమో కాక నిస్వార్థముతో తెలుగు ప్రజల కొరకు ఒక రాష్ట్రం ఉండాలని విశాలమైన భావంతో విశాల ఆంధ్ర ఏర్పడడానికి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మబలిదానమే కారణమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడుగా శ్రీ పొట్టి శ్రీరాములు గారు భారత దేశ చరిత్రలో నిలిచారన్నారు . గాంధేయ మార్గంలో నడుస్తూ అహింస,సత్యం,ధర్మం, శాంతి జీవిత సూత్రాలుగా జీవించిన శ్రీ పొట్టి శ్రీరాములు గారు ప్రతి ఒక్క తెలుగు వారికి ఆదర్శవంతుడనీ అలాంటి మహనీయుని తెలుగుజాతి మరవదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డి నారాయణ, డా" కే.మల్లికార్జున, హిందీ అధ్యాపకులు కోదండ రాములు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు,ప్రిన్సిపాల్, డా"ఎస్. శ్రీనివాసులు కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం.

# బేడా (బుడ్గ) జంగం ప్రజల సమస్యలు తీర్చడం మా బాధ్యత :- కాలవ శ్రీనివాసులు సార్ గారు



**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15.** రాయదుర్గం పట్టణంలో గత 60 సంవత్సరాలుగా సంచార జీవనాన్ని గడుపుతూ స్థిర నివాసాలు లేక జీవనం సాగిస్తున్న బేడా (బుడ్గ) జంగం ప్రజలు ఇప్పటికీ కుల ధ్రువీకరణ పత్రాలు, ఇంటి స్థలాలు వంటి మౌలిక హక్కులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 50 కుటుంబాలు ఈ సమస్యలతో నేటికీ ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గారిని బేడా (బుడ్గ) జంగం ప్రజలు తమ కుల వృత్తి అయిన బుర్రకథ రూపంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ జీవితాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ గుర్తింపు లేకపోవడం వల్ల కలిగే బాధలను కళాత్మకంగా వివరించారు. ప్రజల ఆవేదనను గమనించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గారు సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యపై చర్చించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, నివాస హక్కులు, సంక్షేమ పథకాల అర్హత వంటి అంశాలపై న్యాయం చేసే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ ఎన్నాళ్లుగా అణగారిన వర్గంగా జీవిస్తున్న బేడా (బుడ్గ) జంగం ప్రజలకు ఈ స్పందన కొత్త ఆశను కలిగించిందని, తమ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ముందడుగు పడిందని వారు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బలగొళ్ళ జమ్మన్న,భార్థిక పెద్ద బాలయ్య,బాలాజీ, శంకర్, మారేష్,ఆనంద్,చిన్న జమ్మన్న, సురేష్, నెట్టుకల్ చిన్న బాలయ్య మరియు మహిళలు చిన్న పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన పరిరక్షణపై కేంద్రం స్పష్టీకరణ

**కాకినాడ:** 2023-24లో దేశవ్యాప్తంగా గృహాలు, భవనాలు, పరిశ్రమలు, రవాణా, వ్యవసాయ రంగాల్లో అమలైన ఇంధన పరిరక్షణ పథకాల ద్వారా ఏటా 53.60 మిలియన్ టన్నుల చమురు సమాన ఇంధన పొదుపు సాధ్యమైందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద నాయక్ తెలిపారు. దీనివల్ల సుమారు రూ.2 లక్షల కోట్ల వ్యయ తగ్గింపు జరిగినట్లు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE) అంచనా వేసిందన్నారు. అయితే రాష్ట్రాలు లేదా జిల్లాల వారీగా ఇంధన పొదుపు వివరాలను BEE లెక్కించదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన పరిరక్షణ పథకాల అమలుపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. ఇంధన పరిరక్షణ భవన నియమావళి (ECBC) కనీసం 100 కిలోవాట్ల కనెక్టెడ్ లోడ్ లేదా 120 కేవీఏ కాంట్రాక్ట్ డిమాండ్ ఉన్న కొత్త భవనాలకు వర్తిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సుమారు 1,400 పట్టణ స్థానిక సంస్థలు ECBC ని స్వీకరించాయని, అయితే అనుగుణ భవనాల రాష్ట్ర/జిల్లా వారీ జాబితాను BEE నిర్వహించడం లేదన్నారు. అలాగే ఉజాలా (UJALA) పథకం 2015లో ప్రారంభమై లక్ష్యాలు పూర్తయ్యాక 2019లో ముగిసిందని, ప్రస్తుతం EESL ఆన్‌లైన్ మరియు సంస్థాగత మార్గాల ద్వారా మాత్రమే LED బల్బుల విక్రయం కొనసాగుతోందని మంత్రి తెలిపారు.



## విద్యుత్ షాక్ తోమరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి



**అనంతపురం వార్తలు ప్రతి నిధి 15** అనంతపురం ఉమ్మడి జిల్లాఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ మరియు శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడుముంటిమడుగుకేశవరెడ్డి అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు గ్రామంలో నివాసముంటున్న దేవేంద్ర అనే రైతు వ్యవసాయ పొలంలో తెల్లవారుజామున విద్యుత్ షాట్ అయ్యి మరణించారు విషయం తెలుసుకొని వారి కుటుంబానికి మీకు అండగా నేనుంటాను అని భరోసా ఇచ్చి 10000 ఆర్థిక సహాయం చేసిన నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఉమ్మడి అనంతపురం జిల్లాఏడి సి సి బ్యాంక్ చైర్మన్ మరియు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమాడుగు కేశవరెడ్డి ఆర్థిక సహాయం అందజేశాడు ఈ కార్యక్రమంలో. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నర్సా నాయుడు, మాజీ కన్వీనర్లు జయరాం, గోరకాటి వెంకటేష్, బీసీ సెల్ నాయకులు గిరమ్మ గారి శేఖర్ ఎల్లప్ప బూడిద కృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీ క్యాంపు కార్యాలయంలో వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములుకు నివాళులు



**ఏలూరు, డిసెంబర్ 15(వార్తలు ప్రతినిధి)** మాజీ హోం మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక నేతలు కార్యాలయ సిబ్బంది పటేల్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహానుభావులు దేశం కోసం చేసిన కృషిని, త్యాగాల ను ప్రస్తుతించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది సంస్థానాలన్నిటినీ విలీనం చేసి దేశ సమైక్యతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని వక్తలు కొనియాడారు. అదేవిధంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని సంకల్పించి 58 రోజుల కఠోర నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తుచేసుకున్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే ఇంధనం లేదు ప్రాణ భద్రతే లక్ష్యం డిఎస్పి నరసింహమూర్తి





**శ్రీకాళహస్తి,(వార్తలు) డిసెంబర్ 15.** శ్రీకాళహస్తి పట్టణం, సబ్ డివిజన్ పరిధిలోని డిసెంబర్ 15 తేదీ నుంచి అన్ని పెట్రోల్ బంకుల్లో ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోసే సమయంలో, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి తెలిపారు. అనంతరం నాలుగు మాడ వీధులలో తన సిబ్బందితో కలిసి దిశక్ర వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించని పక్షంలో పెట్రోల్ సరఫరా చేయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి ఫైన్లు విధించబడతాయని హెచ్చరించారు. ఇది శిక్ష కోసం కాదు, ప్రజల ప్రాణ భద్రత కోసమేనని, మా ఫైన్ కంటే మీ భద్రతే, మీ కుటుంబ భద్రతే మాకు ముఖ్యం అని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పోలీసులకు, సమాజానికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగార్జున రెడ్డి, ప్రకాష్ కుమార్, తిమ్మయ్య, ఎస్సైలు వెంకటేష్, రవికుమార్,వెంకటరమణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సమాచార కమిషనర్ గా సుధారాణి రేలంగి నియామకం



కేంద్ర సమాచార కమిషనర్ గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుధారాణి రేలంగి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె పెట్రోలియం, సహజవాయువుల రెగ్యులేటరీ బోర్డు సభ్యురాలిగా ఉన్న ఆమెను సమాచార కమిషనర్ గా నియమిస్తూ ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని నియామక కమిటీ సిఫార్సు చేసింది

## ఏపీ సర్పంచ్ ఎలక్షన్: పంచాయతీ విభజనకు ఆమోదం




**శెట్టూరు మండలం వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతోంది. గ్రామ పంచాయ తీల విభజన, పునర్నిర్మాణం పై ఉన్న నిషేధాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కాలికంగా ఎత్తివేసింది రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమీక్ష. ఆంధ్రప్రదేశ్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తులు ప్రారంభించింది. ఈ క్రమంలో ఎస్ ఈ సి కమిషనర్ నీలం సాహ్ని, ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మున్సిపాలిటీ పదవీకాలం మార్చిలో ముగియ నున్నడన్నతో గ్రామ సర్పంచ్ పదవి కాలం ఏప్రిల్ లో ముగియ నున్నడంతో ప్రత్యేక దృష్టి సాధించారు. గ్రామపంచాయతీలలో మార్పులకు తాత్కాలిక ఆమోదం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ సంబంధిత ఉత్తర్వులు జారీ చేసి, పంచాయతీలను విభజించడం విలీనం చేయడం, పురపాలికల్లో కలపడం వంటి మార్పులకు తాత్కాలికంగా అనుమతులు కల్పించారు. పంచాయతీల పాలకవర్గం తీర్మానాలు, లేదా ప్రత్యేక ఆఫీసర్ ఆధ్వర్యంలో నీ గ్రామసభల ఆమోదంతో ఈ ప్రక్రియ కొనసాగనుంది. పంచాయతీల విభజన, విలీనం విధానం. ఒక పంచాయతీలోని రెండు భాగాలుగా విభజించడం ఒక పంచాయతీలోని గ్రామాలను మరొక పంచాయతీలో కలపడం కూటమి ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను కీలక సంస్కరణలు చేసింది. ఇప్పటివరకు 7, 244 క్లస్టర్లును తొలగించి 13,351 గ్రామపంచాయతీలను స్వతంత్ర పరిపాలన యూనిట్లుగా ఏర్పాటు చేసింది. ప్రతి పంచాయతీకి పారిశుధ్యం తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధిదీపాలు ఇంజనీరింగ్, ఆదాయం ,పన్ను వసూళ్ల వంటి వివిధ భాగాలు ఉండేవిధంగా మార్పులు చేశారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక
మంగళవారం ,
డిసెంబర్ 16 , 2025



## క్యాంప్ కార్యాలయం తేటగుంట పిత్ర వియోగంలో ఉన్న ప్రముఖ న్యాయవాది యనమల సతీష్ ను మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పరామర్శించారు.



తొండంగి మండలం ఏవీ నగరంలో యనమల నాగరాజు మృతి చెందారు. ఇవాళ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఏవీ నగరం వెళ్ళి నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి సాన ుభూతి తెలిపారు. యనమల నాగేశ్వర్రావు, యనమల రాజేష్,యనమల పెదబాబు ,,మోతుకూరి వెంకటేష్,యనమల లక్ష్మణరావు, అంకంరెడ్డి రమేష్ ,బద్ది రామారావు తదితరులు నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు

## ఫోటో రైటప్ డిహెచ్ఎల్ ఫోటో 1 నివాళులర్పిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప



**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15.**న్యాయవాది లోకానంద మృతి మరువలేనిది... వాల్మీకి సంఘం అధ్యక్షులు సౌమ్యుడు, వివాద రహితుడు, సేవాదృక్పథంతో న్యాయ వాది వృత్తిని కొనసాగించిన న్యాయ వాది లోకానంద(58) మన మధ్య ఇక లేరన్న బాధ కలిచి వేస్తుందని రాయ దుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన బాధను వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రాయదుర్గం పట్టణంలోని టీచర్స్ కాలనీలో న్యాయవాది స్వగృహంకు ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబు చ్చారు. న్యాయవాది అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించారు. ఆయన మృతిని సన్నిహితుల ద్వారా తెలుసుకున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు తన పరివారంతో వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. న్యాయవాది వృత్తులో కొనసాగుతూ సేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ కుల, మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందిన న్యాయవాదిగా ముద్ర వేసుకున్న వ్యక్తిని ఆయన కొనియాడారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నానని న్యాయవాది ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, సిద్ధలింగప్ప, మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు బండి గొల్ల నాగరాజు హాజరయ్యారు.

## ప్రజల సమస్యలను త్వర తగతిన పరిష్కరించాలి.. ఆర్డీవో జి వసంత బాబు





**కళ్యాణదుర్గం వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15** :కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి వసంత బాబు , డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. ఈ కార్యక్రమం లో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## బంధం చర్ల గ్రామంలో నాటు సారా పై చింతలపూడి ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి ఒకరి అరెస్టు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి. నరసాపురం మండలం బంధంచర్ల గ్రామానికి చెందిన దారా నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద (01) లీటరు నాటు సారాయిని స్వాధీనపరచుకుని అతనిని అదుపులోకి తీసుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది. అలాగే చింతలపూడి మండలం సుప్రీంపేట గ్రామంలో గల తనగాల నాగరాజు మరియు తనగాల కిషోర్ మరియు లాగు మేరీ అను ముగ్గురుని చింతలపూడి మండల తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి 128 బి ఎన్ ఎస్ ఎస్ బైండోవర్ చేయడమైనదని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు.అలాగే పలు మద్యం దుకాణాలు కూడా తనిఖీలు చేసి సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలు స్కాన్ చేసి విక్రయాలు జరుపుట గురించి అవగాహనా కల్పించటం అయినది.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





**డిసెంబర్ 16వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** విజయవాడ డివిజన్ లో ప్రభుత్వం హాస్పిటల్ నందు జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామానికి చెందిన మండల ఉపాధ్యక్షులు బండి రాజు కుమారుడు బండి రమణయ్య రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితో పాటు రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు రాష్ట్ర యువజన యువగా కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహరావు తదితరులు పరామర్శించారు.

# శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం స్వాతి నక్షత్రం రోజు సుదర్శన హోమం

**డిసెంబర్ 16 వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** జగ్గయ్యపేట మండలం,వేదాద్రి గ్రామంలోని ఈ రోజున పావన కృష్ణానదీ తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు శ్రీ స్వామి వారి జన్మనక్షత్రం అయిన స్వాతి నక్షత్రం రోజు ప్రతి నెల సుదర్శన హోమం నిర్వహించబడుచున్నది. రేపు స్వాతి నక్షత్రం సందర్భంగా అనగా మంగళవారం ది.16-12-2025 ఉదయం గం.10.00 లకు దేవస్థాన అర్చకులచే సుదర్శన హోమం జరుపబడును కావున ఈ కార్యక్రమమలో భక్తులు పాల్గొనవచ్చును. అదేవిధముగా దేవస్థానము నందు స్వాతి నక్షత్రం రోజు సుదర్శన హోమం జరిపించుకొదలచిన భక్తులు వారం రోజులు ముందుగా దేవాలయ కార్యాలయం నందు సంప్రదించగలరు. వైష్ణవ దేవాలయమైన శ్రీ స్వామి వారి దేవస్థానం నందు రేపటి నుండి ప్రారంభమయి నెల రోజుల పాటు జరుగు ధనుర్మాసం ఉత్సవములలో భాగంగా ది.31-12-2025 నుండి 02-01-2026 వరకు మూడు రోజులు అధ్యయానోత్సవములు జరుపబడును.అదేవిధముగా శ్రీ



స్వామి వారి దేవస్థానము నందు ది. 17-12-2025 బుధవారం ఉదయం గం. 11.00 లకు దేవదాయ ధర్మదాయ శాఖ



అధికారులు సమక్షములో (1) కొబ్బరి కాయలు-కిరాణా సామాగ్రి అమ్ముకొను హక్కు లైసెన్సునకు, (2) హోటల్ నడుపుకొను లైసెన్సు హక్కునకు మరియు (3) కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను హక్కునకు సదరు లైసెన్సులు అప్పగించిన నాటి నుండి '1' సంవత్సర కాలపరిమితికి నడుపుకొనుటకు దేవస్థాన ప్రాంగణమందు సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు, ఇ-టెండరు జరుపబడును. కావున ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి బహిరంగ వేలము పాటలలో పాల్గొనవచ్చునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసినారు.

# నూతన బి.క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని సీఆర్ఎం టీచర్ల ఆందోళన

### ఈనెల 22 చలో విజయవాడకు పిలుపు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్

**కాకినాడ, కలక్టరేట్ :** యునైటెడ్ సిఆర్ఎంటి ఫోరం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద క్లస్టర్ రిసోర్స్ మోనిటరింగ్ టీచర్స్ ఆందోళన చేపట్టి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎలిపే రాంజీ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు పరాల మీరా సాహెబ్, కోశాధికారులు డి.స్వర్ణసుధ, ఎం.నాగలక్ష్మి మాట్లాడుతూ,గత 11 ఏళ్ల నుండి అనేక సమస్యలతో సతమతమవుతూ విద్యా శాఖలో సిఆర్ఎంటిలు పనిచేస్తున్నారని, గత ఆరేళ్ళ నుండి వేతనాలు పెంచకపోతే కుటుంబాలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. అనేక



సంవత్సరాలుగా పనిచేస్తున్న సిఆర్ఎంటి లను విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. బి.క్లస్టర్ పేరుతో ఉన్నవారికి పనిని పెంచి, మిగిలిపోయిన ఉద్యోగులను దూర ప్రాంతాలకు బదిలీలు ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేసి, సిఆర్ఎంటిలను రెగ్యులర్ చేయాలని కోరారు. టెట్ ద్వారా క్వాలిఫై అయ్యి, సెలక్షన్ కమిటీ ద్వారా ఉద్యోగాలలోకి వచ్చిన సిఆర్ఎంటిలకు డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని, పిఆర్సి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న విజయవాడ ఎస్.పి.డి కార్యాలయం వద్ద భారీగా సిఆర్ఎంటిలు తరలివచ్చి డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, యూటీఫ్ నాయకులు గిరి, నాగరాజు, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేకూరి రవి, ఎస్ టి యు మణికంఠ, శ్రీకాంత్, శ్రీనివాస్, సంఘం నాయకులు పిఆర్టియు సంఘం నాయకులు చామంతి నాగేశ్వరరావు, ఏ.జి.వి.సుబ్బారావు, ఎ.ఎల్.ఎస్.సి నాగేశ్వరరావు, రాంబాబు, మండల కో ఆర్డినెటర్లు డిజె. డానియెల్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, రాజాబాబు, రాజుబాబు, భాషా,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాకినాడలో విస్తృత స్థాయి ప్రజా పిర్యాదుల స్వీకరణ

### హాజరైన సిటీ ఎమ్మెల్యే వనమాడి

**కాకినాడ :** నగరపాలకసంస్థ అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. నగరపాలక సంస్థ ఇంచా ర్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా పాల్గొని, పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో ఇంచార్జ్ కమిషనర్కు తెలియజేశారు. ప్రతి పిర్యాదుపై సంబంధిత శాఖాధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించి, సమస్యల మూలకారణాలను గుర్తించి శాఖల మధ్య సమన్వయంతో పరిష్కారం సాధించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు చేరువయ్యే పరిపాలన విధానమే నిజమైన పాలనకు నిదర్శనమని ఆయన




పేర్కొన్నారు.సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజా పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని, సమస్యల పరిష్కారం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతాయుత



పరిపాలనకు ఈ కార్యక్రమం దిశానిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్వో శైలజ, ఈఈ కనకారావు, ఏసీపీ శ్రీధర్, విద్యుత్ శాఖ ఈఈ, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు

**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**ఉద్యమాలు ఎస్కే సుభాషిని, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ వెలుగు వివో ఏల ఉద్యోగుల సంఘంజిల్లాలో పనిచేస్తున్న ఏపీ వెలుగు వివో ఏల ఉద్యోగులు అనేక సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని, ఇది పూర్తిగా అన్యాయమని ఏపీ వెలుగు వివో ఏల ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సుభాషిని తీవ్రంగా మండిపడ్డారు.ఈ క్రమంలో డిఆర్డిఏ అధికారి హెచ్ఆర్వో సుబ్బారావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోళ్ల యూనిట్ల విషయంలో మండలాల వారీగా టార్గెట్లు విధించి బలవంతంగా కొనుగోళ్లు చేయించడం పూర్తిగా తప్పు అని అన్నారు. ఈ విధమైన ఒత్తిడుల వల్ల వివో ఏల ఉద్యోగులు ప్రజలతో విభేదాలకు గురవుతూ మానసిక వేదన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం పరాకాష్టకు చేరిందని, ఉద్యోగులు అప్పుల పాలవుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.విధుల నిర్వహణకు అవసరమైన 5G సిమ్ లేదా మొబైల్ ఫోన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.అలాగే, ఎఫ్ ఆర్ ఎస్మరియు ఫేస్ యాప్‌లలోని సాంకేతిక లోపాల వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, వాటి వల్ల వచ్చే తప్పిదాలకు ఉద్యోగులనే బాధ్యులను చేయడం అన్యాయమని స్పష్టం







చేశారు.ఈ నేపథ్యంలో,వివో ఏలపై విధించిన బలవంతపు టార్గెట్లను తక్షణమే రద్దు చేయాలినాలుగు నెలల బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలిహామీ ఇచ్చిన 5G సిమ్ /




మొబైల్‌ను తక్షణమే అందించాలి ఎఫ్ ఏ ఆర్ ఎఫ్ ఏ ఎస్ సి యాప్‌ల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి లేకపోతే, ఏపీ వెలుగు వివో ఏల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, ముట్టడులు నిర్వహించాల్సి వస్తుందని, దానికి పూర్తిగా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్కే సుభాషిని హెచ్చరించారు. అదేవిధంగా సి ఐ టి యు ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలో ఉన్నటువంటి పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యు రమణ వరలక్ష్మి రాజేశ్వరి దివ్య కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# సి హెచ్ సి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**డిసెంబర్ 16వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** జగయ్యపేట పట్టణంలోని ఈరోజు ది. 15.12.2025 నాడు సి హెచ్ సి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గౌరవ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఆసుపత్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, డెవలప్మెంట్ యాక్టివిటీస్ పై గౌరవ ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్మెంట్), పరీక్షలు (టెస్టులు) సమకూర్చే అంశంపై కమిటీ సభ్యులతో చర్చించి, అవసరమైతే సీఎస్ఆర్ ఫండ్స్ కింద డొనేషన్లు సమీకరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను డిప్యూటేషన్ ద్వారా లేదా శాశ్వత భర్తీ అయ్యేలా



చర్యలు తీసుకుంటామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల్లో వైద్యుల పోస్టుల భర్తీకి తగు చర్యలు చేపడతామని గౌరవ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు యలమంచిలి వెంకటలక్ష్మీ, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు మరియు హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి అధికార్లు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అర్జీదారులు సంతృప్తి చెందేలా శాశ్వత పరిష్కారం చూపాలి**

**వృద్ధులు, దివ్యాంగులు అర్జీలు పరిష్కారంలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి**

**ఈ రోజు పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు 294జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**

**ఏలూరు, డిసెంబరు 15:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, మండలాల్లో ప్రజలు నుండి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారం చెయ్యాలని అన్నారు. ప్రజలు నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగానే నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులు అర్జీలు పరిష్కారంలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, వారి చెంతకే వెళ్ళి అర్జీలను స్వీకరించి, సమస్యలను



స్వయంగా అడిగి తెలుసుకున్నట్లయితే వారికి మనోధైర్యం, భరోసా కలుగుతుందని అన్నారు. తమశాఖ పరిధిలో లేనివి అర్జీలు వస్తే వాటిని తక్షణమే సంబంధిత శాఖ అధికారులకు పంపించాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే పరిస్థితి జఠిల%శీ% అవుతుందని అన్నారు. అధికారులు లబ్దిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. సోమవారం పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని. దెందులూరు మండలం రామారావు గూడెంకు చెందిన అరిగెల అమరనాథ్ 2.44 ఎకరాలు నా పంటభూమి ఆన్లైన్ రికార్డులు యందు నమోదు చెయ్యాలని అర్జీఇచ్చారు, నూజివీడు మండలం మొఖాసానరసన్న పాలెం గ్రామానికి చెందిన నువ్వుల రామమోహన రావు నాభూమిని రీ సర్వే చేసిన తర్వాత 10



సెంట్లు భూమిని తక్కువ చూపెట్టారు. కావున దయచేసి న్యాయం చెయ్యాలని కోరారు, బుట్టాయిగూడెం మండలం చీమలవారిగూడెం గ్రామానికి చెందిన అన్నిక వెంకటలక్ష్మి నా పట్టా భూమిలో అనుమతి లేకుండా రహదారి నిర్మాణాలు చేస్తున్నారు విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు, వేలేరుపాడు మండలం ఒంటిబండ గ్రామానికి చెందిన కుంజా రామకృష్ణ మేము ఆదివాసీగిరిజన కుటుంబాలకు చెందిన వారము. ఆటవీశాఖ చట్ట ద్వారా 2005 నుండి భూములను సాగు చేసుకుంటున్నాము ఆ భూములకు హక్కు పత్రాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి. నాంచారయ్య, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఆర్ మల్లవరంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**-వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి**

**రేణిగుంట ( వార్తలు) డిసెంబర్ 15:**టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట మండలంలోని ఆర్.మల్లవరం సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు రేణిగుంట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షల తోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్




పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్



పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, సర్పంచ్ ఎ.మునివెంకటరామిరెడ్డి, సెక్రటరీ డి.మల్లికార్జున, స్థానిక నాయకుడు పి.చిన్నారెడ్డి, ఎంపిహెచ్ఈఓ జి.నాగరాజు, సిహెచ్ఓ అన్నపూర్ణ, సూపర్ వైజర్ శివశంకర్, ఎంఎల్ హెచ్ పి ఐషా, ఏఎన్ఎం జి.స్వరూప, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవసరార్థులకు సేవలందించే విషయంలో అన్న వస్త్ర వైద్య విద్యా దాన సమాజం చేస్తోన్న కృషి వెలకట్టలేనిదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**ప్రశంసించారు. ఏలూరు కుండి సెంటర్లో శ్రీ అన్న వస్త్ర వైద్య విద్యా దాన సమాజం వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి దగ్గరుండి సేవా కార్యక్రమాలను ముందుకు నడిపించారు. దీనిలో భాగంగా ఉచిత వైద్య శిబిరం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలతో పాటూ అన్నసమారాధనను నిర్వహించారు. తొలుత నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుందని చెప్పారు. ఆదిశగా తమ పరిధిలోని ఆస్తులను కాపాడుతూనే దానిపై వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తోన్న శ్రీ అన్న వస్త్ర వైద్య విద్యా దాన సమాజం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదేసమయంలో గత వైసిపి ప్రభుత్వ తీరుపై మండిపడిన ఆయన,,, దేవాదాయ శాఖను నిర్వీర్యం చేసేసిందని ధ్వజమెత్తారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని దేవాదాయ శాఖా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక పర్యవేక్షణను కొనసాగిస్తోన్న విషయాన్ని గుర్తుచేశారు. సమాజం సభ్యులు అంతే బాధ్యతతో వ్యవహరిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఈవో పెన్మెత్స వెంకట కృష్ణంరాజు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళీ నాయకులు తవ్వా అరుణకుమారి, ఆర్నేపల్లి తిరుపతి, చోడే బాలు, మాజీ చైర్మన్ పూజారి నిరంజన్,తూతా శ్రీనివాస్, చింతా వెంకట దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదాసికురువ మదారి కురువ(కురువ) హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో

**జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక**

**కర్నూలు డివిజన్ వార్తలు డిసెంబర్ 15** కర్నూలు నగరం లోని రాజ్ విహార్ సెంటర్ దగ్గర లోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో మదాసికురువ మదారి కురువ(కురువ) హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు: నగరి నాగ భూషణం,జిల్లా అధ్యక్షులు: నేనికే రామ కిష్టప్ప, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్: మంకే వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు గా జెల్లీ మధు, కాల్వ ముని, దిద్దికాటి భీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి గా కురువ శివ, సహాయ కార్యదర్శి లు కురువ వీరేష్,మంకే లక్ష్మన్న, పుల్లం రాజు,జిల్లా కోశాధికారి గా కురువ వెంకటగిరి వీరందరిని కులజుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు





గా రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న మదాసి కురువ, పాల్గొని, ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులకు నియామాక పత్రాలు అందజేసి, పూలమాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగినది, ఈసందర్భంగా సుంకన్న మదాసి కురువ మాట్లాడుతూ కర్నూలు జిల్లా కమిటీ సభ్యులు ఏడు నియోజకవర్గం కమిటీ లను, 26 మండల కమిటీలను, జిల్లాలోని 500 గ్రామాల నుండి గ్రామానికి 10 మంది చొప్పున 5000 మంది నాయకులను తయారు చేయాలి అని తద్వారా మన హక్కులు, రాజ్యాధికారం సాధన సాధ్యమవుతుందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి, ఎల్ల రాముడు,ఆర్గనైజింగ్ సెక్రటరీ భరత్ కుమార్,కార్యవర్గ సభ్యులు సీత రాముడు, నాయకులు బజారి, గోవిందు, లక్ష్మి నారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నపూల వెంకటేశ్వర్లు పెద్దఖర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు





**డిసెంబర్ 16వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు** వాత్సవాయి మండలం సింగవరం గ్రామంఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశములతో వత్సవాయి మండలం, సింగవరం గ్రామానికి చెందిన పొన్నపూల వెంకటేశ్వర్లు పెద్దఖర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము , జనసేన నాయకులు శౌకత్ అలీ , కోసూరి ప్రహ్లాద్ ,ఈమని కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు రామచంద్రరావు పేటసరస్వతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటలిటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి . రాధాకృష్ణ (చంటి)



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**రామచంద్రరావు పేట నందు సరస్వతి హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ అండ్ ట్రమా కేర్ హాస్పిటల్ ఏర్పాటుచేసి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హాస్పిటల్ నందు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఈ కార్యక్రమంలో సరస్వతి హాస్పిటల్ వైద్యులు అంకం నరేష్ మరియు వారి డాక్టర్ల బృందం, కో క్లస్టర్ ఇంచార్జ్ దాకారపు రాజేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు వసంత మహల్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం తన ప్రాణాలర్పిం చిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ పునరంకితులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఏలూరు వసంత మహల్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తెలుగువారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి జీవపోసిందని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూనే, ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, మాజీ కార్పొరేటర్ గూడవల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య, మద్దుల పవన్ కుమార్, తవ్వా అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు..

# ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**పొట్టి శ్రీరాములు వర్ధంతి నీ పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వతంత్ర సమరయోధు లు కీర్తిశేషులు శ్రీరాములు గారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి ఘనముగా నివాళులను అర్పించారు



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడు తూ పొట్టి శ్రీరాములు గారు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు. నెల్లూరు జిల్లా వృత్తి స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాటం మరణం: 15 డిసెంబర్ 1952 ఉపవాస దీక్షలోవారి యొక్క ప్రాణాలను కోల్పోయినట్లు భారతదేశంలో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలపురుషుడని, తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. 1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. పొట్టి శ్రీరాములు గారి జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదల ఎలా ఉండాలో నేర్పుతుంది. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి మనం గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించాలని నేటితర యువతీ యువకులకు ఆదర్శప్రాయుడని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ శ్రీ జి ముని రాజా ఆర్ ఐ పవన్ కుమార్ , ఆర్ఎస్ఐ భాస్కరరావు , ఏ .ఓ షేక్ మస్తాన్ పోలీస్ సిబ్బంది మరియు ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు పడమర వీధి గంగానమ్మ జాతర - కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించికున్న హెూం మంత్రి అనిత



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి15:**ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర కమిటీ చైర్మన్ చోడే బాలసుబ్రహ్మణ్యం, చోడే వెంకటరత్నంలు ఆలయ మర్యాదలతో హెూం మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. జాతరలో భాగంగా మేడలపై కొలువుదీరిన శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను దర్శించుకొని సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్లతో కలిసి అమ్మవారికి చీరను కానుకగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ నెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, పూజారి నిరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక
మంగళవారం ,
డిసెంబర్ 16 , 2025



# పుట్లూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 133వ సోమవారం అన్నదాన కార్యక్రమం



**అనంతపురం వార్తలు ప్రతినిధి 15**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 113వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమందమండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 113వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, మూల వెంకటసుబ్బయ్య,పామి రెడ్డి శేష రెడ్డి, వి . వెంకట స్వామి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ X- కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది.

# రామచంద్రరావు పేటలో వైభవ్ జువెలరీ నూతనంగా ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ.కుటుంబ సభ్యులు .





**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**స్థానిక రామచంద్రరావు పేట సోమవారం నందు వైభవ్ జ్యువెలర్స్ అధినేత గ్రంధి అమరేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రజిత ఎక్స్ క్లూజివ్ వెండి ఆభరణాల షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సతీసమేతంగా హాజరైన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గ ఈ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి , మాజీ ఏఎంసి చైర్మన్ పూజారి నిరంజన్ గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్నేపల్లి తిరుపతి రావు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ నుంచి వచ్చిన రుద్రాక్ష వృక్షాలు - ఆరు సంవత్సరాల తర్వాత దర్శనమిచ్చిన శివ అనుగ్రహం





**తిరుపతి (వార్తలు) డిసెంబర్ 15రామచంద్రాపురం**మండలంలోని కుప్పం గ్రామానికి చెందిన రైతు జేజిరెడ్డి పొన్నాల ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రకృతిని పూజించే ఆయన 2019 సంవత్సరంలో తన వ్యవసాయ భూమిలో రెండు రుద్రాక్ష వృక్షాలను నాటారు. ఈ పవిత్ర వృక్షాలను ఆయన అప్పట్లో నేపాల్ నుంచి తీసుకువచ్చారు. ఆది నుంచి పరమశివుడి అనుగ్రహంతో, నిత్య పూజలు%-%భక్తితో ఈ వృక్షాలను సంరక్షిస్తూ వచ్చారు.కాలగమనంలో ఆరు సంవత్సరాలు పూర్తయ్యాక, ఈ రుద్రాక్ష వృక్షాలు ఇప్పుడు తొలిసారిగా రుద్రాక్షలను ధరించడం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇది కేవలం ప్రకృతి సంఘటన మాత్రమే కాకుండా, శివ కృపకు నిదర్శనంగా భక్తులు భావిస్తున్నారు.రుద్రాక్ష అనేది పరమశివుడి కన్నీటితో జన్మించిందన్న పురాణ విశ్వాసం ఉంది. అటువంటి పవిత్ర రుద్రాక్షలు స్వయంగా ఒక రైతు భూమిలో పుట్టడం ఆ ప్రాంతంలో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఈ వృక్షాల దర్శనం, రుద్రాక్షల అవతరణను శివ అనుగ్రహంగా, శుభ సూచకంగా భక్తులు భావిస్తున్నారు.ఈ సంఘటన ద్వారా భక్తి, ఓర్పు, విశ్వాసం ఉంటే పరమేశ్వరుడు అనుగ్రహం ప్రసాదిస్తాడని జేజీ రెడ్డి పొన్నాల అనుభవం తెలియజేస్తోంది. ఇది ఆధ్యాత్మికంగా ఒక అపూర్వమైన ఘట్టంగా నిలుస్తోంది.

# ఘనంగా యూత్ క్రిస్మస్ సంబరాలు



**తిరుపతి (వార్తలు)డిసెంబర్ 15** యూఏఈ దేశంలోని ఫెయిత్ ఫుల్ గాస్పల్ కరమ చర్చ్, కరామ లోని కెరీర బిల్డింగ్ నందు యూత్ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్,సంఘ కాపరి పాస్టర్ యేసు అధ్యక్షత వహించగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీల శామ్యూల్ రత్నం ఆహ్వానం పలికి కారు.ముఖ్య ప్రసంగీకు లు ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుడైనటువంటి పౌలు యవనస్తుడు అయినటువంటి తిమోతికి రాసిన లేఖలో మొదటి తిమోతి నాల్గవ అధ్యా యం 11-13 వచనాలలో చెప్పబడినట్లు " నీ యవ్వనమును బట్టి ఎవ్వడు నిన్ను తృణీకరింప నీయ కు గాని మాటలలోనూ,ప్రవర్తనలోనూ,ప్రేమలోనూ,విశ్వాసంలోనూ, పవిత్రత లోనూ, విశ్వాసులకు మాదిరిగా ఉండుము". అన్నట్లు యవ్వనస్తులు అనగా యూత్ ఈ ఐదు విషయం లో క్రీస్తు పోలిన వారిగా ఉండవలెనని ఆకాంక్షించారు. మాటలు అవునంటే అవునని కాదంటే కాదని యు వలే ఉండవ నని, ప్రేమ విషయంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనగా నీవు ఏ మాటలు అంటే బాధపడతావో అటువంటి మాటలు ఎదుటివారిని అనురాధని, అందరిని ఒకే ప్రేమతో చూసుకోవాలి అన్నారు. అనంతరం యూత్ తో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు వాసు పొడిపి రెడ్డి, మరియు పాస్టర్ సెల్వరాజ్ రావులపాలెం,ఓషియన్ స్టార్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లి శీను బాబు, బైకో కృష్ణారెడ్డి,ప్రమోద్ కుమార్,శ్రావణి శెట్టి తాళ్లూరుబ్రహ్మా,సిస్టర్మేరీజ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు లో విద్యార్థి జేఏసీ మహా ర్యాలీ



**గూడూరు ( వార్తలు ):**ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా గత వైసిపి ప్రభుత్వం గూడూరు ను తిరుపతి జిల్లాలో కలిపిందని దీనివల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం వెంటనే గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలని లేనిపక్షంలో గూడూరునే జిల్లా కేంద్రం చేయాలని విద్యార్థి జేఏసీ కన్వీనర్ మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం తిరుపతి జిల్లా గూడూరు పురవీధుల్లో నినాదాలు చేస్తూ మహా ర్యాలీ నిర్వహించారు.టవర్ క్లాక్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ కన్వీనర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గూడూరు ఎన్నో సంవత్సరాలుగా ఉందని గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల మనోభావాలను తెలుసుకోకుండా తిరుపతి జిల్లాలో గూడూరు ను కలిపిందన్నారు.జిల్లా ప్రధాన కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలకు ముందు చంద్రబాబు, లోకేష్ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వస్తే నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# పంటలను మద్దతు ధరలతో కొనుగోలు చేయాలి

## సిపిఐ జూటూరు మహమ్మద్ రఫీ





**యాడికి వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**ధాన్యం, మొక్కజొన్న, పత్తి, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహ సిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భం గా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లా డుతూ భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని .ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ,గోనె సంచులు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైం దని ఆరోపించారు. తేమ శాతం, రంగు మారిందన్న కారణాలతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు 75 కేజీల బస్తాను తక్కువ ధరకు అమ్మి భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నా మార్కెట్లో రూ.1600 నుంచి 1700కే కొనుగోలు జరుగుతోం దని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పత్తి రైతులు కూడా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోయారని, సీసీఐ కేంద్రాల్లో అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు.రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కిలో అరటి ధర రూ.0.50 కూడా రావడం లేదని తెలిపారు. వ్యాపారస్తుల సిండికేట్ వల్ల రైతుల ఆదాయం దెబ్బతింటోందని పేర్కొన్నారు. మోంథా తుఫాను కారణంగా భారీ నష్టం జరిగినప్పటికీ రైతులకు ఇప్పటివరకు సరైన నష్టపరిహారం అందలేదని, పంటల భీమా పథకాలు కూడా రైతులకు ఉపయోగపడడం లేదని విమర్శించారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘాలు పలు డిమాండ్లను ప్రకటించాయి. మద్దతు ధరలతో పాటు బోనస్ చెల్లించి పంటలు కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని, పంటల భీమా ఉచితంగా అమలు చేయాలని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డికి అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్ గరిడీ శివన్న, సుబ్బారావు పాల్గొన్నారు

# మీ కోసం కాదు మీ కుటుంబం కోసం హెల్మెట్"

**"నిర్లక్ష్యం ఒక్క క్షణం కన్నీళ్లు జీవితాంతం"**
**"హెల్మెట్ మీ ప్రాణాల రక్షణ మీ కుటుంబానికి భరోసా"**
**"ఒక హెల్మెట్ ఎన్నో జీవితాలకు రక్షణ"**
**"హెల్మెట్ ధరిస్తేనే ఇంటికి సురక్షితం"**
**రేణిగుంటలో "నో హెల్మెట్ - నో పెట్రోల్",**
**"నో హెల్మెట్ - నో రైడ్" ర్యాలీ**



**రేణిగుంట (వార్తలు) డిసెంబర్ 15**తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పీ ఆధ్వర్యంలో రేణిగుంట సీఐ జయచంద్ర వారి సిబ్బంది,గాజులమండ్యం సీఐ మంజునాథ రెడ్డి వారి సిబ్బంది, జర్నలిస్టుల సహకారంతో సోమవారం రోడ్ సేఫ్టీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు."నో హెల్మెట్ – నో పెట్రోల్", "నో హెల్మెట్ – నో రైడ్" అనే నినాదాలతో అంబేద్కర్ విగ్రహం కూడలి నుంచి చెక్ పోస్ట్ పెట్రోల్ బంకు వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాలకే ప్రమాదంగా మారుతుందని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

# అమరజీవికి ఘన నివాళి అర్పించిన టీడీపీ నాయకులు

**ప్రజావేదికలో పొట్టిశ్రీరాములు 73 వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన టిడిపి నాయకులు కార్యకర్తలు**



**కళ్యాణదుర్గం వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15** బాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడాలని, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు ప్రజావేదిక నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, షామీర్, డిష్ మురళి, వాటర్ షెడ్ చైర్మన్ గోళ్ళ బొజ్జన్న, సర్పంచ్ లాల్ కృష్ణ, కొత్తపల్లి గోవిందరెడ్డి, చిన్నమల్ల చౌదరి, సునీల్, ఇటుకల రామాంజనేయులు, తలారి సత్తి, వడ్డే నాగరాజు, డీలర్ శీన, రాజు, మారుతి కుమార్, బంట్రోతు మంజునాథ్, తిమ్మరాజు, పసుపుసైన్యం మంజు, రామన్న, రామాంజనేయులు, నవీన్, రమణ, శ్రీరామ్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 15:**కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రతి సంవత్సరం డిసెంబరు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికారికంగా ఆత్మర్పణ దినోత్సవంగా నిర్వహించు కుంటున్నామన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు చిరస్మరణీయం, స్ఫూర్తిదాయకం అన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్య, అహింస, హరిజనోద్ధరణ ఆశయాలు కోసం జీవితాంతం కృషిచేసిన పొట్టి శ్రీరాములు మహానీయులు అన్నారు.1930 సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న గొప్ప యోధుడు అన్నారు. ఆంధ్రులు చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణ త్యాగానికి పూనుకుని అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు మనందరికీ మార్గదర్శకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీ దేవి, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో కోటి సంతకాల ర్యాలీ గ్రాండ్ సక్సెస్...

**జనసంద్రమైన రాయచోటి.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాయచోటిలో ప్రజాగర్జన**





**రామాపురం డిసెంబర్ 15 (వార్తలు ప్రతినిధి)**ఉప్పెనలా అన్నమయ్య జిల్లాలో కోటి సంతకాల సమరం ...రాయచోటిలో గర్జించిన ప్రజా స్వరం..వైద్యవిద్యను కాపాడుకు నేందుకు కదం తొక్కిన ప్రజలు..ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి..ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ భగ్గుమన్న అన్నమయ్య జిల్లా ప్రజలు...అన్నమయ్య జిల్లాలో సేకరించిన 3 లక్షలకు పైగా కోటి సంతకాల పత్రాలను వాహనంలో నింపి .. రాయచోటి పట్టణం చెక్ పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.స్వచ్ఛంధంగా,వేలాదిగా తరలివచ్చిన యువత,విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు,వైఎస్ఆర్ సీపీ శ్రేణులు..అన్నమయ్య జిల్లాలోని 3 లక్షల కోటి సంతకాల పత్రాలను నింపిన వాహనానికి జెండా ఊపి రాయచోటి నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి పంపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి,ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర వైఎస్ఆర్ సిపి నేతలు మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం అన్నమయ్య జిల్లాలో మహోద్యమంగా మారింది. పేదల వైద్యవిద్య హక్కును కాపాడాలన్న సంకల్పంతో సాగిన ఈ ఉద్యమం రాయచోటి పట్టణాన్ని కదిలించింది.అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల పత్రాల తరలింపు సందర్భంగా రాయచోటిలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. జిల్లాలో సేకరించిన 3 లక్షల సంతకాల పత్రాలతో నింపిన వాహనం రాయచోటి చెక్పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు సాగిన ర్యాలీలో ప్రజాగ్రహం ప్రతిబింబించింది.స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రజలు యువత, విద్యార్థులు, మేధావులు, విద్యా వంతులు, ప్రజాసంఘాలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన గళం వినిపించారు. ప్రజల హక్కైన వైద్యవిద్యను ప్రైవేటు బినామీలకు అప్పగించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్యవిద్య ఉండాలిమెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అధునాతన వైద్యసేవలు అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పిపిపి మోడల్ పేరుతో ప్రజా వైద్యంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని నినదించారు.ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ నేతలుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ,పుంగనూరు నేతలు శ్రీనాధ రెడ్డి,అనూష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నినాదాలతో హోరెత్తిన రాయచోటి "వైద్యవిద్య అమ్మకానికి కాదు – ఇది ప్రజల హక్కు","పిపిపి మోడల్ రద్దు చేయాలి","ప్రజా వైద్యంపై కూటమి కుట్రలను తిప్పికొడదాం"అంటూ నినాదాలతో రాయచోటి పట్టణం హోరెత్తింది.

నిజాయితీ - నిష్పక్షికత
వార్తలు
దిన పత్రిక
మంగళవారం ,
డిసెంబర్ 16 , 2025

# చంద్రగిరిలో.. కోటి సంతకాల భారీ ర్యాలీకి అనూహ్య స్పందన..!

**- ఆరు మండలాల నుంచి వందలాదిగా తరలివచ్చిన నేతలు**
**- తుమ్మలగుంట నుంచి పద్మావతీపురం వరకు భారీ ర్యాలీ**
**- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాలతో రెపరెపలాడిన ద్విచక్రవాహనాలు**
**-ర్యాలీలో ద్విచక్రవాహనం నడిపి ప్రత్యేక ఆకర్షణగా చెవిరెడ్డి కుమారులు**





**తిరుపతి, వార్తలు 15**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1,16,000 మంది సంతకంపెట్టి తమ వ్యతిరేకతను వ్యక్తం చేయగా ప్రజలు సంతకం పెట్టిన పత్రాలను ఇప్పటికే తిరుపతి జిల్లా పార్టీకి అందజేశారు.. అక్కడ నుంచి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంకు తరలించే క్రమంలో చేపట్టిన భారీ ర్యాలీకి చంద్రగిరి నియోజక వర్గం నాయకులు, కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభించింది.తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట తెలుగుతల్లి విగ్రహం నుంచి సోమవారం ప్రారంభమైన భారీ ర్యాలీ తిరుపతి పద్మావతీపురం వద్దకు చేరుకుంది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ర్యాలీ ఒక గంటపాటు నగరంలో ప్రయాణించి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్దకు ఉదయం 10 గంటలకు చేరుకుంది. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన భారీ ర్యాలీకి పార్టీ నేతలు, కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారు. ర్యాలీలో ద్విచక్ర వాహనాలు ముందు వెళుతుండగా కార్లు వాటిని వెంబడిస్తూ వరుసక్రమంలో సాగుతుండటం చూసిన జనం జహయో జగనన్నా.. అంటూ నినదించారు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ర్యాలీలో పాల్గొన్న యువత నినాదాలతో హోరెత్తిస్తూ ముందుకు సాగారు. సీఎం చంద్రబాబు సొంత ఊరిలోనే వ్యతిరేకిస్తున్నారు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేసే సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని ఆయన సొంత ఊరిలో నుంచే వ్యతిరేకిస్తున్నారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విమర్శించారు. పేద ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న చంద్రబాబు ప్రభుత్వంకు చంద్రగిరి నుంచే తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టి, పెరిగిన ఊరు నుంచే ప్రజలు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలు చేశారంటే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసుకోవాలన్నారు. జగనన్న ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో 1లక్షా 16వేల మంది ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేయడం జరిగిందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాకు వివరించారు.

రెపరెపలాడిన పార్టీ జెండాలు

తుమ్మలగుంట నుంచి బయలుదేరిన భారీ ర్యాలీలో పార్టీ జెండాలు రెపరెపలాడాయి. ముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు ద్విచక్రవాహనాలు నడుపుతూ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలబడతా వారి వెంట వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలు నడుపుతూ ముందుకు సాగారు. సుమారు 300 ద్విచక్రవాహనాలు, 75 కార్లు ర్యాలీలో పాల్గొనగా వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తుమ్మలగుంట నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో పాటు ర్యాలీని విజయవంతంగా తీసుకువచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలను జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి ఆర్‌కె రోజలు ప్రత్యేకంగా అభినందించారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**పీలేరు డిసెంబర్ 15 :(వార్తలు):**జై వాసవి.. జై జై వాసవి అంటూ నినదించిన నినాదాల మధ్య అమరజీవి, ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధకుడు పొట్టి శ్రీరాములు వర్ధంతిని పీలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు ఆర్యవైశ్య సంఘం, వాసవి గ్రేటర్ పీలేరు, వాసవి కపుల్స్ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పీలేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, వాసవి గ్రేటర్ పీలేరు ప్రెసిడెంట్ గోవర్ధన ప్రసాద్, వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ ఆమూరి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే పని బాలసుబ్రమణ్యం, మహల్ రవి, రేవూరి ప్రసాద్, రెడ్డి ప్రసాద్, శ్రీనివాసులు, రాచపల్లి కృష్ణమూర్తి, పామిడి నాగరాజా, గ్రంథే గణపతి, గోపి, సుమంత్ తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని అమరజీవికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ పీలేరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కపుల్స్, వాసవి గ్రేటర్ పీలేరు సభ్యులు మరియు పీలేరు ప్రముఖులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు విజయ్ మహేష్ మాట్లాడుతూ, "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగం వల్లే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. భవిష్యత్ తరాలకు ఆయన త్యాగం స్ఫూర్తిదాయకంగా నిలవాలి" అని అన్నారు.కార్యక్రమం చివర్లో నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి మహానీయుల జీవితాలను యువత తెలుసుకోవడం ద్వారా సమాజానికి సేవ చేసే దృక్పథం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**మినీ అంగన్వాడి కేంద్రాల స్థాయిలు పెంచిన ప్రభుత్వం**
**ఎమ్మెల్యే,రాష్ట్ర సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి**





**దేవీపట్నం వార్తలు ప్రతినిధి :15**అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలను మరింత పటిష్ఠంగా అమలుచేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో సోమవారం అంగన్వాడీ కార్యకర్తలకు చరవాణి లు పంపిణీ కార్యక్రమం ఐటిడిఎ పథక నిర్వహణ అధికారి బచ్చు స్మరణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలను కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు సౌలభ్యం రీత్యా వారికి అందించే ఆహారం, పూర్వ ప్రాథమిక విద్య విధానాలు సులభంగా అందించేందుకు విస్తృత స్థాయిలో కార్యకర్త లకు మరింత నైపుణ్యం కల్పిస్తుందన్నారు. వారికి అందించే ఆహారం లో కూడా పూర్తి నాణ్యత తో ఉండేలా చూస్తూ ప్రాథమిక విద్య కు సిద్ధం చేసే బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. దీనిలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గంలో చింతూరు డివిజన్ లోని 93 మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా, రంపచోడవరం డివిజన్ లోని 91 మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసిన్నట్లు తెలిపారు. మరియు కార్యకర్తల కొరకు కేంద్రాల్లో అందించే సేవలపై ప్రతీ రోజు సంబధిత ఉన్నత అధికారులకు అంతర్జాలంలో అందించే విధంగా చింతూరు డివిజన్ లోని 432మంది కార్యకర్తలకు , రంపచోడవరం డివిజన్ లోని 582 మంది కార్యకర్తలకు శాంసంగ్ 5g చర వాణీలు అందజేశారు. కార్యక్రమంలో CDPO లు కె. ఉమ, సుజాత, పి క్రాంతి కుమారి, సుచరిత ఆదిలక్ష్మి,శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని రంపచోడవరం ఐటీడీఏ పీఓ బి.స్మరణ్ రాజ్ కు వినతిపత్రం ఇచ్చిన ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు



**దేవీపట్నం వార్తలు ప్రతినిధి: 15**అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ పీఓ బి.స్మరణ్ రాజ్ కు (1) షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమాకాల చట్టం ప్రకటించి కంపచోడవరం ఐటీడీ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న 309 ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఆదివాసీ పట్టాభద్రులతో ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని అలాగే ఆదివాసీ యువతకు ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఇద్దరేసి ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి ఆశ్రమం పాఠశాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,దేవి పట్నం మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 2 పెనికికల పాడు గ్రామం ఎంపీపీ పాఠశాల ప్రారంభించాలని,ఏజెన్సీలో ఉన్న ప్రతి మండలంలో మినీ జీడి పిక్కల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట గ్రామంలో ఆరో ప్లాంటు ఏర్పాటు చేయాలని మరియు వ్యక్తిగత మరుగు దొడ్లు మంజూరు చేయాలని,మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేయాలని,శిధిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగ్లు మంజూరు చేయాలని,ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని,రంపచోడవరం కేంద్రంగా తొలి స్వతంత్ర సమరయోధుడు కారం తమ్మన్న దొర పేరుతో జిల్లా ప్రకటించాలని,ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని,ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా శరభవరం దేవారం పంచాయతీల రైతులకు సాగునీరు అందించాలని,దేవీపట్నం మండలంలోని దేవారం గ్రామపంచాయతీ మరియు ఇందుకూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న 11 చెరువులకు కొత్త తూములు ఏర్పాటు చేయుట గురించి,దేవారం గ్రామం వచ్చే ఆర్టీసీ బస్సు టైమింగ్స్ ఉదయం 8:30 గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,ఆదివాసీ రైతులకు సోలార్ ఫెన్సింగ్ మరి యు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా మంజూరు చేయాలని, వెలగ పల్లి కాలువకు బ్రిడ్జి నిర్మించాలని, రంపచోడవరం కేంద్రంగా ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని మరియు ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని,కె.ఫారం ఎల్.ఫారం భూమి సమస్యలు పరిష్కరించా లని మొదలైన సమస్యలపై వినతి పత్రం అందజేశామన్నారు. రంపచోడవరం ఐటీడీఏ పిఓ బి.స్మరణ్ రాజ్ స్పందిస్తూ త్వరలోనే అన్ని మండల కేంద్రాల్లో జీడిపిక్కల మినీ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మిగతా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,తెల్లం వీరా స్వామి దొర మొదలైన వారు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణకు తంబళ్లపల్లె నుండి భారీగా కార్యకర్తలు



**తంబళ్లపల్లె డిసెంబర్ 15 (వార్తలు ):** మదనపల్లెలో సోమవారం జరిగిన దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వాహనాలలో తరలి వెళ్లారు.తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బిజెపి, కూటమి నాయకులు తరలి వెళ్లారు. రాష్ట్రస్థాయిసీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వందలాది వాహనాలలో మదనపల్లికు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మరియు బిజెపి మహిళా నేత పీట్లఅంజలి సారథ్యంలో యువత, మహిళలు వాజ్ పాయ్ విగ్రహావిష్కరణతో పాటు బహిరంగ సభకు తరలి వెళ్లారు. తంబళ్లపల్లె నుండి బిజెపి నాయకులు రామస్వామి రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, రాఘవరెడ్డి, సుబ్బయ్య, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, యుగంధర్, కొటాల మల్లికార్జున, బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుక్కలూరు ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ రికార్డులు తనిఖీ





**యాడికి వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15**జిల్లా మలేరియా అధికారి ఆదేశాను ప్రకారము తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ లోని రికార్డులన్నీ తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి ఇక్కడికి జ్వరము అని వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ మలేరియా చికెన్ యూనియన్ టైఫాయిడ్ మొదలగు రక్తపరీక్షలు నిర్వహించాలని తెలియజేయడం జరిగినది గ్రామాల నుండి వచ్చిన రక్తపూతలను తప్పక పరీక్షించాలని తెలియజేయడం జరిగినది గ్రామములందు గల ఏఎన్ఎం లు గ్రామమునందు తీసిన రక్త పూతలను వారమునకు రెండుసార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుక్కలూరుకు పంపాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చుక్కలూరు ఎంపీహెచ్వో లక్ష్మన్న మేల్ సూపర్వైజర్ ఎంపీ నారాయణ ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతి మొదలగు వారు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకి నివాళు





**యాడికి వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15:**యాడికి ఆర్యవైశ్య యువజన సభ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించి 15-12-25 అమరజీవి పొట్టి శ్రీరాములు అమరహే అంటూ నినాదాలు చేస్తూ మౌనం పాటిస్తూ సిద్ధాంజలి వహించారు జీఎస్టీ రవి కేదార్ సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు

# అఖండ-2 సినిమా చూసిన పరిటాల కుటుంబంకుటుంబ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



**అనంతపురం వార్తలు ప్రతినిధి 15:** అఖండ 2 సినిమాలో బాలకృష్ణ ఉగ్రరూపం చూపించారని తెలుగు సినిమా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్న సునీత, శ్రీరామ్ అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.ద

# నీటితోనే రైతుల అభివృద్ధి.....



**రేణిగుంట (వార్తలు) డిసెంబర్ 15:**రైతులకు సమృద్ధిగా నీరు అందించగలిగితే రైతులు అభివృద్ధి చెందుతారని నీచే అగ్రికల్చరల్, ఆర్గనైజింగ్ ఫార్మరి లిమిటెడ్ చైర్మన్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ (ఫార్మర్) లీడర్ హరి శరణ్ దేవగన్ అన్నారు. తిరుపతి పర్యటన కోసం వచ్చిన ఆయనకు సోమవారం విమానాశ్రయంలో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ నరసింహ, విశ్రాంత ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రేణిగుంట మండల అధ్యక్షుడు పిల్ల పాలెం రాము తదితరులు శాలువ కప్పి, పూలమాలలు వేసి, పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విమానాశ్రయ పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రాయితీల కంటే నీరు ముఖ్యమన్నారు. వ్యవసాయం చేసే రైతులకు పూర్తిస్థాయిలో నీటిని సమకూర్చగలిగితే రైతే రాజు అవుతాడని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సక్రమంగా రైతులకు చేరడం లేదన్నారు. ప్రభుత్వం పదివేల రూపాయల నిధులు రైతులకు విడుదల చేస్తే రైతుకు కేవలం 2000 రూపాయలు మాత్రమే చేరుతున్నదన్నారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు. సన్న కారు రైతులు సన్నకారు రైతులు గానే మిగిలిపోతున్నారని భూస్వాములు ఇంకా భూస్వాములు అవుతున్నారని అన్నారు. వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. రైతులకు సక్రమంగా నీరు అందించగలిగితే అంతకంటే రైతులకు భాగ్యం లేదన్నారు.

# రాయదుర్గం మున్సిపాలిటీ నూతన వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాయదుర్గం టౌన్ వార్తలు ప్రతినిధి డిసెంబర్ 15.:**రాయదుర్గం మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైనటువంటి రెండు కొత్త ట్రాక్టర్లు రెండు ట్రాలీలు రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ప్రారంభించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శిల్ప, కౌన్సిలర్లు టిడిపి నాయకులతో కలిసి మున్సిపల్ ఆఫీసు వద్ద పూజలు నిర్వహించి లాంచనంగా ప్రారంభించారు. 25 లక్షలు వేచించి కొనుగోలు చేసి వీటిని చెత్త తరలింపు నీటి సరఫరాకు ఉపయోగిస్తామని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలియజేశారు.

Editor: **E.Ramana** Printed & Published and Owned by **E.Mukteshwari**, D.No. 2-8-259, Mukarampura, Karimnagar and Printed at **Sri Venkatarama, Printers** at D.No. 2-28, Setharampur, Karimngar
Ph: 0878-6500033, E-mail:news.vaarthalu@gmail.com RNI NO. AP Tel/2008/24179